IN MEDIA PUBLICATION PVT LTD
@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
www.mivaartanews.com
TGBIL/25/A0512
హైదరాబాద్
శుక్రవారం 21 ఆగస్టు 2026
సంపుటి : 02
సంచిక :50
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


# సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలా కసరత్తు

- రెండో విడత ఇందిరమ్మ ఇళ్లపై బిగ్ అప్డేట్
- సెప్టెంబర్ 15 నాటికి లబ్ధిదారుల ఎంపిక
- వచ్చే నెల 15 నాటికి ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు
- ఒక్కో నియోజకవర్గంలో 2,500 మందికి కేటాయింపులు
- రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లు కేటాయింపు



హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత లబ్ధిదారులను సెప్టెంబరు 15 నాటికి ఎంపిక చేసి, మంజూరు పత్రాలు అందించేలా హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధి మినహాయించి రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 2,500 చొప్పున ఇళ్లను నిర్మించి ఇవ్వనుంది. తెలంగాణలో 50 వేల మంది వరకు గుడిసెల్లో నివసిస్తున్నట్లు అధికారుల సర్వేలో తేలింది. రెండో విడతలో వీరందరికీ మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే 'రూఫ్ పునఃప్రారంభం' అనే కొత్త పథకం పేరుతో నియోజకవర్గానికి 700 చొప్పున 70 వేల ఇళ్లు మంజూరు చేయనున్నారు. తుది జాబితాను కలెక్టర్ పరిశీలించిన తర్వాత దస్త్రం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి - మిగతా3లో




## ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లపై స్టే ఎత్తివేతకు నిరాకరణ
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయన్న తెలంగాణ హైకోర్టు
- ఉచిత పథకాలకు నిధుల మళ్లింపు వల్ల అత్యవసర రంగాలపై ప్రభావం పడుతోందని వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల చట్టబద్ధత, ఉచిత పథకాలకు నిధుల వినియోగంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పథకాల నిధుల విడుదలపై ఉన్న మధ్యంతర స్టేను ఎత్తివేసేందుకు జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం నిరాకరించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'డేంజర్ బెల్స్' మోగుతున్నాయని హెచ్చరించిన ధర్మాసనం... పరిమితి లేకుండా ఉచిత పథకాలకు నిధులు మళ్లించడం - మిగతా3లో

## విద్యార్థుల కంటే మంత్రుల కుక్కలకే మెరుగైన సౌకర్యాలు

- వారి పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకే పంపాలి : దీప్కే
- మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ కన్వీనర్ అభిజీత్ దీప్కే డిమాండ్
- పాఠశాలల దుస్థితికి ప్రజాప్రతినిధులు, మంత్రులే బాధ్యత వహించాలి





## నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చు

- PM CARES నిధిపై ఖర్గే ప్రశ్నలు
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 87.85 లక్షలు మాత్రమే ఖర్చు చేశారని ఖర్గే వెల్లడి
- అత్యవసర పరిస్థితుల కోసం ఏర్పాటు చేసిన నిధిలో వేల కోట్ల రూపాయలు ఎందుకు మూలుగుతున్నాయని ప్రశ్న





# రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

- ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఎవరికీ ప్రయోజనం ఉండదు
- న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు ఈ సమస్యలను పరిష్కరించలేవు
- సెప్టెంబర్‌లో 4 రాష్ట్రాల సీఎంలతో ఢిల్లీలో భేటీ నిర్వహిస్తాం
- సదరన్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా




హైదరాబాద్/చెన్నై


దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి దేశ ప్రగతికి మూలాధారమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జలవివాదాలను న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు పరిష్కరించలేవని.. పరస్పర సంప్రదింపులతోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవడం తప్పు కాదని.. అయితే ఆ నెపంతో నీటిని సముద్రంలోకి వదిలేస్తూ ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఏ ఒక్కరికీ ప్రయోజనం ఉండదన్నారు. అందుకే తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య నెలకొన్న జల వివాదాలపై చర్చించడానికి సెప్టెంబర్ తొలి వారంలో ఢిల్లీలో ఆయా రాష్ట్రాల సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని అమిత్ షా ప్రకటించారు. తమిళనాడులోని మహాబలిపురంలో గురువారం జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ భేటీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడంతో), తమిళనాడు సీఎం సి.జోసెఫ్ విజయ్, ఏపీ సీఎం చంద్రబాబు, కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్, - మిగతా3లో



## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు

- అమెరికా కమిషన్ సంచలన వ్యాఖ్యలు
- ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని యూఎస్సీఐఆర్ఎఫ్ డిమాండ్
- మోహన్ భగవత్ అమెరికా పర్యటనకు ముందు ప్రతిపాదన
- ఆర్ఎస్ఎస్ నేతలకు దౌత్య మర్యాదలు వద్దన్న కమిషన్
- మత స్వేచ్ఛ ఉల్లంఘనలపై ఆర్ఎస్ఎస్‌పై ఆరోపణలు
- గతంలోనూ భారత్‌పై యూఎస్సీఐఆర్ఎఫ్ తీవ్ర నివేదిక

## టూరిస్ట్ హబ్‌లుగా తెలంగాణ బౌద్ధస్థూపాలు




- ఆగ్నేయాసియా దేశాల సహకారంతో ప్రణాళికలు
- రాష్ట్రంలో బౌద్ధ చారిత్రక ప్రదేశాల పట్ల ఆగ్నేయాసియా దేశాల ఆసక్తి
- వారి సహకారంతో అభివృద్ధి, విస్తరణ దిశగా పర్యాటక శాఖ
- ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే అవకాశం

హైదరాబాద్

బౌద్ధ పర్యాటకానికి అంతర్జాతీయ సహకారంతో కొత్త రూపుని ఇచ్చేలా తెలంగాణ పర్యాటక శాఖ శ్రీకారం చుడుతోంది. హైదరాబాద్, చుట్టుపక్కల ఉన్న చారిత్రక బౌద్ధ క్షేత్రాలకు శతాబ్దాల చరిత్ర ఉండటంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అపారమైన ప్రాచుర్యం - మిగతా3లో

## సీబీఎస్ఈ 3 భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

- ప్రణాళికను పునఃపరిశీలించాలని బోర్డుకు ఆదేశం
- మూడు భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు అభ్యంతరం
- ఈ విధానం అమలుపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశం

మూడు భాష విద్యార్థులపై అదనపు భారాన్ని మోపడమే అవుతుందన్న ధర్మాసనం



# తిమ్మాపూర్ బీసీ గురుకుల పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ

– విద్యార్థినులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి

మన మీ వార్త ఆగస్టు 20వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకొని అన్ని రంగాల్లో రాణించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులతో ముచ్చటించి వారి చదువులు, వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందుతున్నాయా లేదా అని మంత్రి ఆరా తీశారు. విద్యార్థినుల ఆరోగ్యం, విద్యతో పాటు వారికి అందుతున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం విద్యార్థినులతో విద్యా విషయాలపై మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

చదువుతో పాటు విద్యార్థినులలో ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కరికులం యాక్టివిటీస్‌ను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులతో సరదాగా ముచ్చటిస్తూ పాటలు పాడించారు, కథలు చెప్పించారు. ప్రతిభ కనబరిచి పాటలు పాడిన విద్యార్థినులను మంత్రి సత్కరించి అభినందించారు.



రేపటి భవిష్యత్‌పై స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. తాము చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినులకు సూచించారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్య, క్రమశిక్షణతో పాటు ప్రతిభను పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# బావుపేటలో ప్రజా పాలన కార్యక్రమం.. ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్









మన మీ వార్త ఆగస్టు 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేటలో పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న -- పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి స్వయంగా తెలుసుకుని, వ్యక్తిగత మరియు గ్రామ సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

బావుపేట గ్రామ ప్రగతి నివేదిక

ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బావుపేట గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా గణనీయమైన ప్రయోజనాలు అందుతున్నాయని మంత్రి తెలిపారు.

- గ్రామంలో 331 పెన్షన్లు మంజూరు కాగా, నెలకు సుమారు రూ.90 లక్షలు చెల్లింపు జరుగుతోంది.
- మొదటి దశలో 17 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయి. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేపట్టనున్నట్లు తెలిపారు.
- 316 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ రూ.20.73 లక్షలు విడుదల చేశారు.
- 326 కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ కోసం రూ.10.96 లక్షలు విడుదల చేశారు.
- మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల కింద రూ.20.10 లక్షలు విడుదల చేశారు.
- బ్యాంక్ లింకేజీ కింద రూ.6.72 కోట్లు విడుదల చేశారు.
- ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న 5 మంది రైతులకు రూ.1.50 లక్షలు విడుదల చేశారు.
- వివిధ సంక్షేమ పథకాల కింద రూ.2.14 కోట్లు విడుదలయ్యాయి.
- రైతు భరోసా కింద 4,660 మంది రైతులకు రూ.4.17 కోట్లు విడుదల చేశారు.
- రైతు బీమా కింద 8 మంది రైతు కుటుంబాలకు రూ.40 లక్షలు అందించారు.
- సన్న వడ్ల బోనస్ కింద 155 మంది రైతులకు రూ.38.08 లక్షలు విడుదల చేశారు.
- గ్రామంలో 119 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు.
- 272 భూ భారతి దరఖాస్తులను క్లియర్ చేశారు.
- 28 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు.

**ప్రజల వద్దకే ప్రభుత్వం రావాలి**

ప్రజా పాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో పల్లె పల్లెకు వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయి, వాటిపై ప్రజల అభిప్రాయాలు ఏమిటి, వారి ఆకాంక్షలు ఏమిటి, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనే విషయాలను ప్రజల మధ్యకు వచ్చి తెలుసుకుంటేనే పూర్తిస్థాయిలో అర్థం చేసుకోగలమని అన్నారు.

రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై గ్రామంలోనే ప్రజలతో చర్చిస్తున్నామని తెలిపారు.

ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ పథకాలు

బావుపేటలో సుమారు 614 కుటుంబాలు ఉన్నాయని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డుదారులకు పనులు కల్పించడంతో పాటు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చూస్తామని తెలిపారు.

రేషన్ కార్డులు, సన్నబియ్యం, రైతు భరోసా, రైతు బీమా, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు.

రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

వర్షపాతం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో పడే ప్రతి చుక్క వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల మార్పిడి, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల ద్వారా రైతులకు కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.

**ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి**

గ్రామంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకోవాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలను పరిశీలించడంతో పాటు మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, పథకాలు, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారా అనే అంశాలను కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు.

**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం**

గ్రామానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రజలకు ఆయా శాఖల పథకాలు, కార్యక్రమాలపై వివరాలు అందించారని మంత్రి తెలిపారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యం, ఉపాధి హామీ, వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

"ప్రజల వద్దకు ప్రభుత్వం రావాలి.. ప్రజల సమస్యలను ప్రజల మధ్యే పరిష్కరించాలి" అనే లక్ష్యంతోనే పల్లె పల్లెకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

గ్రామానికి ఇంకా ఏ అవసరం ఉన్నా, వ్యక్తిగతంగా లేదా సామూహికంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రజల సహకారంతో బావుపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమావేశంలో సర్పంచ్ బత్తుల రవీందర్ గౌడ్ , జిల్లా,మండల అధికారులు ,గ్రామ ప్రజలు,మహిళలు ,రైతులు పాల్గొన్నారు.


## దళితవాడ స్మశాన సమస్యను పరిష్కరించండి

**వారం రోజుల్లోపు పరిష్కరించకపోతే రోడ్లను దిగ్బందిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు.**

**తుగ్గలి:** తుగ్గలి మండల కేంద్రంలో ఉన్న దళితవాడ స్మశాన సమస్యను పరిష్కరించి, మండల వ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లను వారంలోపు మరమ్మతులు చేయకపోతే రోడ్లను దిగ్బందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం డి ఆనంద్ బాబు హెచ్చరించారు.గురువారం తుగ్గలి మండల కేంద్రంలోని రామాలయం కమ్యూనిటీ హాల్లో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం సిపిఎం మండల నాయకులు రంగస్వామి అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం సిపిఎం మండల కమిటి బృందం రాతన మరియు తుగ్గలి మండల కేంద్రంలో గుంతలు పడ్డ రోడ్లను, తుగ్గలి దళితవాడ స్మశాన స్థలాన్ని పరిశీలించి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యం.డి ఆనంద్ బాబు, మండల కార్యదర్శి శ్రీ రాములు, మండల నాయకులు రంగస్వామి మాట్లాడుతూ గ్రామాల మధ్యనే రోడ్లపై గుంతలు ఏర్పడి గ్రామ ప్రజలతో పాటు వాహనదారులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏలిన వారికి మాత్రం ఏమాత్రం పట్టడం లేదని వారు విమర్శించారు.పత్తికొండ నుండి గుత్తికి వెళ్లే ప్రధానమైన రహదారిలో రాతన గ్రామంలో 20 మీటర్ల పరిధిలో గుంతపడి అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.తుగ్గలి ప్రారంభంలోనూ, రైల్వే బ్రిడ్జి కింద గుంతల మయంగా ఉన్న గుర్తించడం లేదన్నారు,గత సంవత్సర కాలంగా రాతన తుగ్గలి ఎర్రగుడి జొన్నగిరి గ్రామాలలో రోడ్ల మరమ్మతులు నిర్వహించాలని ఆందోళనలు నిర్వహించి వినతి పత్రాలు ఇచ్చినా వినే వారే కరువయ్యారన్నారు.

## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు..



ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని అమెరికాకు చెందిన మత స్వేచ్ఛల కమిషన్ (యూఎస్సీఐఆర్ఎఫ్) డిమాండ్ చేసింది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ నెల 29న న్యూయార్క్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. భగవత్‌తో పాటు ఆర్ఎస్ఎస్ నేతలకు అమెరికా ప్రభుత్వం ఉన్నత స్థాయి దౌత్య మర్యాదలు ఇవ్వొద్దని కమిషన్ సభ్యులు కోరారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన అనుబంధ సంస్థలు భారత్‌లో మైనారిటీలపై దాడులకు పాల్పడ్డాయని యూఎస్సీఐఆర్ఎఫ్ ఛైర్మన్ ఆసిఫ్ మహమూద్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఆర్ఎస్ఎస్ సభ్యుడేనని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలపై ఆంక్షలు విధించాలని కమిషనర్ జీన్ మిల్స్ సూచించారు. మత స్వేచ్ఛ ఉల్లంఘనలకు బాధ్యులైన ఆర్ఎస్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. మార్చిలో విడుదల చేసిన వార్షిక నివేదికలోనూ భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన యూఎస్సీఐఆర్ఎఫ్.. ఆర్ఎస్ఎస్, రా వంటి సంస్థలపై ఆంక్షలు విధించాలని సిఫార్సు చేసింది. అయితే యూఎస్సీఐఆర్ఎఫ్ ఆరోపణలను భారత్ గతంలోనే ఖండించింది. భారత్‌పై వక్రీకరించిన, ఏకపక్ష చిత్రాన్ని ఆ సంస్థ చూపుతోందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అనుమానాస్పద వర్గాలు, భావజాల కథనాల ఆధారంగా యూఎస్సీఐఆర్ఎఫ్ నివేదికలు తయారవుతున్నాయని విమర్శించింది. భారత బహుళత్వ సమాజంపై తప్పుడు ముద్ర వేసేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అమెరికాలో హిందూ దేవాలయాలపై దాడులు, భారతీయులపై పెరుగుతున్న అసహనాన్ని ముందుగా పరిశీలించాలని సూచించారు.

## 'విరాళాల దోపిడీకి రామమందిర ట్రస్ట్ సరిపోలేదా?'




అయోధ్య రామమందిర విరాళల చోరీ, పీఎం కేర్స్ నిధి వినియోగంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నలు లేవనెత్తారు. ౢావీ జూ=జూ నిధి, రామమందిర ట్రస్ట్ రెండూ ప్రధాని మోదీ పర్యవేక్షణలోనే ప్రకటించాయని, రెండింటికీ విరాళాలు అందుతాయని ఆయన తెలిపారు. పీఎం కేర్స్ ట్రస్ట్‌లో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ జవాబుదారీతనాన్ని డిమాండ్ చేశారు. ఆ ఏడాదిలో కేవలం రూ. 87.85 లక్షలు మాత్రమే ఖర్చు కాగా, నిధిలో సుమారు రూ. 8,452 కోట్ల ముగింపు నిల్వ ఉందని ఆయన పేర్కొన్నారు. 2024–25లో జరిగిన ఖర్చు నిధి ముగింపు నిల్వలో కేవలం 0.01 శాతం మాత్రమేనని ఖర్గే ఎక్స్? వేదికగా ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల కోసం ఏర్పాటు చేసిన నిధిలో వేల కోట్ల రూపాయలు ఎందుకు మూలుగుతున్నాయని ఆయన ప్రశ్నించారు.

ప్రజా జవాబుదారీతనం లేని ప్రభుత్వ వ్యవస్థనా? విరాళాల దోపిడీకి ఒక రామమందిర ట్రస్ట్ సరిపోలేదా అన్నట్లుగా ఉంది! గుర్తుంచుకోండి మోదీ, మీరేౢావీ జూ=జూ నిధిని, రామమందిర ట్రస్ట్‌ను ప్రకటించారు. మీ పర్యవేక్షణలోనే రెండింటికీ విరాళాలు అందుతున్నాయి!" అని అన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి ౢావీ జూ=జూ నిధిలో రూ. 8,452 కోట్ల నిల్వ ఉందని ఖర్గే వెల్లడించారు. ఈ క్రమంలోనే నిధికి సంబంధించిన జవాబుదారీ విధానాలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఇది =× (సమాచార హక్కు చట్టం) పరిధిలోకి రాదని, జూ+ ఆడిట్ లేదా పార్లమెంటరీ జవాబుదారీతనానికి లోబడి లేదని ఆయన ఆరోపించారు. 2024–25లో నిధి నిల్వలో చాలా తక్కువ భాగం మాత్రమే ఖర్చయినప్పటికీ, అత్యవసర నిధిలో వేల కోట్లు ఎందుకు పోగుచేస్తున్నారని, దాని వెనుక ఉన్న కారణం ఏంటని ఖర్గే ప్రశ్నించారు.

**నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చు : ఖర్గే**

"ప్రధానమంత్రి ఈ ట్రస్ట్‌కు చైర్మన్‌గా ఉన్నారు. రక్షణ, హోం, ఆర్థిక శాఖ మంత్రులు దీనికి ట్రస్టీలుగా ఉన్నారు. ఇది జూ= (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులు, పన్ను మినహాయింపు పొందే విరాళాలను స్వీకరిస్తుంది. ప్రధానమంత్రి పేరుతో ఉన్న ఈ నిధి సాధారణ ప్రజా పరిశీలన విధానాల పరిధిలోకి ఎందుకు రాకుండా ఉందో వివరించాలి. ప్రధానమంత్రి పేరుతో ఉన్న నిధి సాధారణ ప్రజా పరిశీలన విధానాలకు ఎందుకు అతీతంగా ఉంది? 2024–25 ఆర్థిక సంవత్సరంలో అందుబాటులో ఉన్న నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చయినప్పుడు, వేల కోట్ల రూపాయల అత్యవసర నిధిని పోగుచేయడంలో ఉన్న ఉద్దేశం ఏంటి?" అని ఖర్గే ప్రశ్నించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చిన వడ్డీతో పాటు, స్వదేశీ, విదేశీ విరాళాలు కూడా ఈ నిధికి సమకూరాయని ఖర్గే వెల్లడించారు.

**పీఎం కేర్స్ ఫండ్ ఏంటి?**

కొవిడ్–19 మహమ్మారి వంటి అత్యవసర, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడానికి, అలాగే బాధితులకు ఉపశమనం కల్పించడానికి ఒక ప్రత్యేక ప్రజా స్వచ్ఛంద ట్రస్ట్‌గా 'ప్రధానమంత్రి సిటిజన్ అసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఇన్ ఎమర్జెన్సీ సిట్యుయేషన్స్ ఫండ్' (ౢావీ జూ=జూ ఖీబఅs) ఏర్పాటు చేశారు. 2020 మార్చి 27న దిల్లీలో 'రిజిస్ట్రేషన్ చట్టం–1908' కింద అధికారికంగా ఈ ట్రస్ట్ నమోదైంది. జాతీయ సంక్షోభ సమయాల్లో విరాళాలను స్వీకరించడానికి, సహాయాన్ని అందించడానికి ఒక కేంద్రీకృత వ్యవస్థగా ఇది పనిచేస్తుంది.

## సీబీఎస్ఈ 3 భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

సీబీఎస్ఈ పాఠశాలల్లో మూడు భాషల విధానం అమలు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జాతీయ విద్యా విధానం (చీజూ 2020) అమలును తాము వ్యతిరేకించడం లేదని, అయితే దీనిని అమలు చేసే క్రమంలో విద్యార్థులపై అనవసర ఒత్తిడి పడకూడదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ విధానం యొక్క ఆచరణాత్మక అమలుపై మరోసారి సమగ్రంగా అధ్యయనం చేయాలని బోర్డును ఆదేశించింది.

**ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు లేవనెత్తిన ప్రధానాంశాలు:**

ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 10వ తరగతి వచ్చేసరికి మూడో భాషలో కూడా తప్పనిసరిగా బోర్డు పరీక్ష రాయాల్సి రావడం వారిపై అదనపు భారాన్ని మోపడమే అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ప్రస్తుత 6వ తరగతి విద్యార్థులకు ఈ మూడో భాష బోర్డు పరీక్ష నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అంతేకాకుండా, ఈ విధానాన్ని అసలు 6వ తరగతి నుంచి ప్రారంభించాలా లేక ప్రాథమిక స్థాయిలోనే 3 లేదా 4వ తరగతి నుంచే అమలు చేయాలా అనే విషయాన్ని కూడా పునరాలోచించాలని స్పష్టం చేసింది. పాఠశాలల్లో సరిపడా అర్హత కలిగిన ఉపాధ్యాయుల లభ్యత, పాఠ్యపుస్తకాలు, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీని ధర్మాసనం ఆదేశించింది. విద్యార్థులు ఇన్నాళ్లుగా చదువుతున్న విదేశీ భాషల కాంబినేషన్ దెబ్బతినకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపింది.

# రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

-మొదటిపేజీ తరువాయి

కేరళ వి.డి.సతీశన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కృష్ణా జలాల వాడకానికి అనుమతించాలి: కర్ణాటక సీఎం**

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013లో కృష్ణా జలాల పంపిణీపై తీర్పును ప్రకటించగా, ఇంకా ఆ తీర్పును నోటిఫై చేయలేదని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. 10 నిమిషాల్లో జరగాల్సిన పని 13 ఏళ్లు గడిచినా పరిష్కారం కాలేదని, ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేయకపోయినా..ఆ తీర్పులో జరిపిన కేటాయింపుల ఆధారంగా కృష్ణా జలాలను వాడుకోవడానికి అనుమతించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీటి కేటాయింపులు లేకుండా తెలంగాణ నిర్మిస్తున్న పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకోవాలని ఆయన కోరగా చర్చలతో ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని అమిత్‌షా సూచించారు.



**పోలవరం నుంచే గోదావరి--కావేరి అనుసంధానం**


పోలవరం ప్రాజెక్టు నుంచే గోదావరి--కావేరి అనుసంధానం చేపట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు వివాదాన్ని పరిష్కరించుకోవాలని కేంద్ర మంత్రి అమిత్ షా సూచించగా అన్ని ప్రాజెక్టులపై చర్చించి ఏకాభిప్రాయానికి వద్దామని చంద్రబాబు సూచించారు. పాలమూరు--రంగారెడ్డి, తుమ్మిడిహెట్టి, గోదావరి--కావేరి అనుసంధానం ప్రాజెక్టులతోపాటు బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేసే అంశంపై సెప్టెంబర్‌లో ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని ఈ సందర్భంగా అమిత్ షా ప్రకటించారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

**ఏపీ--తెలంగాణ విభజన అంశాలపై..**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తులు, అప్పుల విభజన, ఇతర పెండింగ్ సమస్యలను కేంద్ర హోంశాఖ సంప్రదింపులతో త్వరలోనే పరిష్కరించుకోవడానికి రెండు రాష్ట్రాల ప్రతినిధులు సమ్మతించారు.

# కాసులు కురిపిస్తున్న బోడె కాకరకాయలు

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో బోడకాకర ఈ సీజన్‌లో మార్కెట్లో ఎక్కడ చూసినా కనిపిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై అమ్మకాలు చేస్తున్నారు. జిల్లాలోని భీంపూర్, జైనథ్, బేల, తలమడుగు, తాంసి, ఆదిలాబాద్ రూరల్ , మండలాల్లోని పలు అటవీ ప్రాంతాల్లో ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో, అటూ కవ్వాల్ అభయారణ్యం అటవీ ప్రాంతాల్లో బోడ కాకర కాయలు విరివిగా దొరుకుతాయి. పక్కనున్న మహారాష్ట్ర సరిహద్దులోని మాండ్వి, కిన్వట్, బోరీ, పాంధ్రకవడ, ఘాటంజి తదితర ప్రాంతాల్లోను ఎక్కువగా దొరుకుతాయి. ఇక్కడి ప్రాంతవాసులు సైతం ఆదిలాబాద్‌కు తీసుకొచ్చి మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారు. ఇవి కేవలం అటవీ ప్రాంతంలోనే కాదు దట్టమైన పొదల్లో, చెట్లకు అల్లుకొని ఉన్న తీగల్లోను ఈ బోడ కాకరకాయ పెరుగుతుంది. జూలై నుంచి ఆగస్టు, సెప్టెంబర్ నెల వరకు మాత్రమే ఇవి కాస్తాయి. బోడకాకర కాయలు సహజంగా లభిస్తాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో బోడ కాకరలు ఎక్కువగా దొరుకుతున్నాయి. ఆదిలాబాద్ రైతు బజార్‌తోపాటు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్‌లపై అమ్మకాలు చేస్తున్నారు. అమ్మకాలు చేసే వారు ఎక్కువగా అడవుల్లో బుర్క పిట్టలు, ఇతర అడవి ప్రాంతాల వనరులపై ఆధారపడి జీవిస్తుంటారు. ఈ సీజన్‌లో మాత్రం బోడకాకరలను ఎక్కువగా వీరే తీసుకొస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో బోడకాకర కిలో రూ.200 ధర పలుకుతోంది. ఒక్క రోజు ఒక్కొక్కరు చొప్పున సుమారు వెయ్యి, నుంచి 2వేల వరకు అమ్మకాలు చేసి ఉపాధి పొందుతున్నారు. బోడకాకరను తెంపడం కొంచెం కష్టంగా ఉంటుంది. ఉదయం వేకువ జామున అడవుల్లోకి వెళ్ళి చెట్ల పొదల్లో విష కీటకాల నుంచి తమను తాము రక్షించుకుంటూ ఈ బోడ కాకరలను సేకరిస్తున్నామని రాథోడ్ వివరించారు. జిల్లాలో ఎక్కువగా అడవుల్లో తమ సామాజిక వర్గానికి చెందిన వారు బోడకాకర సేకరిస్తూ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో రూ.200కేజీ అమ్ముతున్నామన్నారు. వచ్చిన డబ్బులతో తమ కుటుంబం కోసం వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తున్నామని, ఈ సీజన్‌లో మాత్రమే సెప్టెంబర్ వరకు దొరుకుతాయని అన్నారు.ప్రస్తుతం శ్రావణమాసం సందర్భంగా ఎక్కువగా అందరు మాంసాహారాన్ని మానేసి బోడ కాకరను తింటున్నారు. వానాకాలంలో చికెన్, మటన్ కంటే ఔషధ గుణాలున్న బోడ కాకరకాయ తింటే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం తక్కువ అని డాక్టర్లు సైతం చెబుతుంటారు. చాలామంది శ్రావణమాసంలో మాంసాహారానికి దూరంగా ఉంటారు. ఈ బోడ కాకరకాయను కొన్ని ప్రాంతాల్లో ఆగాకర, బొంత కాకర, అడవి కాకర, వంటి పేర్లతో కూడా పిలుస్తారు. మరాఠీ, హిందీ భాషల్లో ఇక్కడి ప్రాంత వాసులు కర్టులే, కంటోలా అని పిలుస్తారు. సాధారణ కాకరకాయతో పోలిస్తే చిన్నగా, పైభాగంలో ముళ్లలాంటి పొరతో కనిపించే ఈ కూరగాయకు ఈ సీజన్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. రుచి మాత్రమే కాకుండా ఇందులో పలు రకాల పోషకాలు ఉండటం దీని ప్రత్యేకత. బోడ కాకరకాయలో పీచు, విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ కె, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు లభిస్తాయి. అంతేకాకుండా యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కలిగిన ఫైటోన్యూట్రియెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలో కణాలను దెబ్బతీసే ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఈ బోడకాకరలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గడానికి పీచు సహాయపడుతుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువును నియంత్రించుకోవాలనుకునేవారు కూడా దీన్ని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. ఎక్కువ నూనెతో కాకుండా తక్కువ నూనెతో వండితే మరింత ఆరోగ్యకరమైన ఎంపికగా ఉంటుంది. వర్షాకాలంలో లభించే ఈ కూరగాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఉండటం వల్ల శరీర రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన పోషకాలను అందించడంలో కూడా తోడ్పడుతుంది. చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడే పోషకాలు ఇందులో ఉండటం మరో ప్రయోజనం.బోడ కాకరకాయతో పులుసు, కూర, వేపుడు, పొడి, బిర్యానీ వంటి వంటకాలు చేసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాల కోసం ఎక్కువ నూనె, ఉప్పు కలపకుండా వండటం మంచిది. మధుమేహం లేదా బీపీకి మందులు వాడుతున్న వారు ఆహారంలో మార్పులు చేసే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. సరైన ఆహారం, వ్యాయామం, నిద్రతో పాటు ఇలాంటి సీజనల్ కూరగాయలను మితంగా తీసుకోవడం ఆరోగ్యకరమైన జీవనశైలికి ఉపయోగపడుతుంది.



# పొంగులేటి వ్యాపారాలపై అనేక వివాదాలు

**ఖమ్మం :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యంత కీలకమైన పదవిలో ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చుట్టూ ముసురుకుంటున్న వరుస వివాదాలు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంత్రాంగానికి పెద్ద పరిపాలనా, రాజకీయ సవాలుగా పరిణమించాయి. ప్రభుత్వంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తారనే పేరున్న పొంగులేటి, శాఖాపరమైన నిర్ణయాల్లో దొర్లిన తప్పిదాలు , వ్యక్తిగత, కుటుంబ వ్యాపార ఆరోపణల కారణంగా నిరంతరం వార్తల్లో నిలుస్తున్నారు. పరిపాలనాపరంగా ఇప్పటికే సవాళ్లు ఎదుర్కొంటున్న వేళ, స్వయంగా కీలక మంత్రి వివాదాల్లో చిక్కుకోవడం ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల దాడికి సులభమైన లక్ష్యంగా మారుస్తోంది.సమస్యల్లో అత్యంత తీవ్రమైనది రిజిస్ట్రేషన్ల చట్టం సెక్షన్ 22-ఎ వివాదం. హైదరాబాద్ పరిసర జిల్లాలైన మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డిల్లో పదిలక్షలకు పైగా ప్రైవేటు ఆస్తులు, అపార్ట్‌మెంట్లు అధికారులు రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలోకి చేర్చడంతో ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సాధారణంగా రెవెన్యూ శాఖలోని సమస్యలను పరిష్కరించి పౌరులకు ఉపశమనం అందించాల్సి ఉండగా, ఈ కొత్త 22-ఎ ల్యాండ్ లాకింగ్ సమస్య దశాబ్దాల తరబడి ఉన్న ఇళ్లను కూడా వివాదంలోకి నెట్టింది. తీవ్ర నిరసనల అనంతరం మంత్రి పొంగులేటి బహిరంగ క్షమాపణలు చెప్పి, అధికారులపై తప్పు తోసేసి, టోల్‌ఫ్రీ నంబర్లు పెట్టినా.. నాటకీయమైన ఈ పరిణామాలు రేవంత్ ప్రభుత్వంపై పట్టణ మధ్యతరగతికి ఉన్న నమ్మకాన్ని దెబ్బతీశాయి.పరిపాలనాపరమైన వైఫల్యాలకు తోడు ఆయన కుటుంబానికి చెందిన వ్యాపారాలు, లీగల్ సమస్యలు కాంగ్రెస్ సర్కార్‌కు మరింత ఇబ్బందికరంగా మారాయి. ఆయన కుమారుడు హర్షా రెడ్డికి సంబంధించిన కోట్లాది రూపాయల లగ్జరీ వాచీల స్మగ్లింగ్, హవాలా మరియు క్రిప్టోకరెన్సీ చెల్లింపుల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, డీఆర్ఐ ఆయన ఇళ్లు, కార్యాలయాల్లో వరుస సోదాలు నిర్వహించడం రాజకీయ కలకలం రేపింది. ఈ కేసుల దర్యాప్తు రేవంత్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర పడేందుకు దోహదపడుతుందనే అభిప్రాయం కేడర్‌లో నెలకొంది. మరో ప్రధాన ఆరోపణ పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ప్రాజెక్టులు, అలాగే మౌలిక వసతుల కాంట్రాక్టుల కేటాయింపు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులు, పెద్ద కాంట్రాక్టుల ప్రక్రియలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధిక ప్రాధాన్యత దక్కుతోందని, ప్రైవేటు ఆస్తి అభివృద్ధి వ్యాపార సంస్థలతో పొంగులేటికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ ఘాటు విమర్శలు చేస్తున్నాయి. కీలక మంత్రి వద్ద అధికారం ఉండటం వల్ల సొంత వ్యాపారాలకు లబ్ధి చేకూరుతోందనే ఆరోపణ ప్రతిపక్షాలకు విమర్శల అస్త్రంగా మారింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఇది మింగుడుపడని పరిణామంగా మారినట్లు సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఒకవైపు ప్రజాపాలన పేరుతో మెరుగైన ఇమేజ్ సాధించడానికి సీఎం ప్రయత్నిస్తుంటే, మరోవైపు రెవెన్యూలోని 22-ఎ గందరగోళం, ఈడీ, డీఆర్ఐ దాడులు, కేబినెట్ సహచరుల అసంతృప్తి వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందనే ఆగ్రహం సీఎం స్థాయిలో ఉందనే ప్రచారం నడుస్తోంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన శాఖలోని 22-ఎ సమస్యను ఎంత వేగంగా, పారదర్శకంగా పరిష్కరిస్తారనేది ఆయన రాజకీయ భవితవ్యానికే కాదు, మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వ రేటింగ్‌కు అత్యంత ముఖ్యం.



## సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలా కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

వద్దకు వెళ్తుంది. మంత్రి ఆమోదించాక లబ్ధిదారుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ అంతా సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లను కేటాయించింది. ఇందులో 1.80 లక్షల ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున రూ.9 వేల కోట్లను, రూఫ్? ఆధునికీకరణలో భాగంగా 70 వేల ఇళ్లకు రూ.2 లక్షల చొప్పున రూ.1,400 కోట్లను అందించనుంది.

**ఈసారి మొదటి విడతలోనే రూ.లక్ష రుణం**

మహిళా సంఘాల ద్వారా రూ.లక్షలను నాలుగు దశలో ఇవ్వనుంది. పునాది దశ దాటిన తర్వాత మొదటి విడత రూ.లక్షను అందిస్తారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో భాగంగా చాలామంది పేదలు పునాది వరకు ఇళ్లను నిర్మించుకోవడంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఈసారి ఆ పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రూ.లక్ష రుణం ముందే ఇచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పునాది దశ దాటిన తర్వాత సర్కార్? నుంచి జమయ్యే రూ.లక్షను లబ్ధిదారులు మహిళా సంఘానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

**ఇందిరమ్మ అర్హుల జాబితా ప్రకటన**


మరోవైపు హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లను ఈనెల 27 నుంచి కేటాయించనున్నారు. 27 నుంచి 31 వరకు రోజుకు 4 నియోజకవర్గాల్లో పూర్తి పారదర్శకంగా లాటరీ నిర్వహించనున్నట్లు హౌసింగ్? బోర్డు వైస్? ఛైర్మన్? వీపీ గౌతమ్? పేర్కొన్నారు. క్యూర్? పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 7 వేల 340 ఎల్?ఐజీ ఫ్లాట్లకు 60 వేల 14 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రస్తుతం ఓఆర్?ఆర్? లోపల సొంత ఇళ్లు లేదా ప్లాటు ఉన్నాయా అనే విషయాలను 360 డిగ్రీల పరిశీలన జరుగుతోంది. అది పూర్తి చేసి రేపు సాయంత్రం అర్హుల ప్రాథమిక జాబితా ప్రకటించనున్నారు. ఆగస్టు 21న సాయంత్రం నుంచి మీసేవ పోర్టల్ లేదా హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా అర్హుల జాబితా అందుబాటులో ఉంటుందని గౌతమ్ వెల్లడించారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోపు తెలపవచ్చన్నారు. అభ్యంతరాలను పరిశీలించి అర్హుల తుది జాబితాను ఈ నెల 25న ప్రకటిస్తారు.

## ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం..

-మొదటిపేజీ తరువాయి

వల్ల ఇతర అత్యవసర రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వ్యాఖ్యానించింది. నీటిపారుదల, ఇతర ప్రాజెక్టుల కోసం నిర్బంధంగా భూములిచ్చిన బాధితులకు ఏళ్లకు ఏళ్లు పరిహారం చెల్లించకుండా బకాయిలు పెట్టడంపై కోర్టు నిలదీసింది. భూబాధితులకు పరిహారం ఇవ్వడం ప్రభుత్వ చట్టబద్ధమైన బాధ్యత కాదా? అని ప్రశ్నించింది. అలాగే, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి చెల్లించలేక పోవడంతో వారు న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాధనాన్ని ఈ విధంగా వాడటానికి బదులు భూబాధితులకు సకాలంలో పరిహారం ఇచ్చి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే అసలు ఇటువంటి పథకాల అవసరమే ప్రజలకు ఉండదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల బాట పట్టించి, ఆ ఆదాయంతో సంక్షేమం చేపట్టవచ్చుని సూచిస్తూ, సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## టూరిస్ట్ హబ్‌లుగా తెలంగాణ బౌద్ధస్థూపాలు




-మొదటిపేజీ తరువాయి

పొందాయి. ఆగ్నేయాసియా దేశాలు రాష్ట్రంలోని బౌద్ధ చారిత్రక ప్రదేశాల పట్ల మంచి ఆసక్తిని కనబరుస్తున్నాయి. వాటి అభివృద్ధికి వివిధ దేశాలూ తోడ్పాటును కూడా అందిస్తున్నాయి. నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ బుద్ధవనం ఆసియాలోనే అతిపెద్ద బౌద్ధ థీమ్ పార్కుగా గుర్తింపు పొందింది. ఇక్కడ స్తూపాలు, మహాస్తూప ప్రతిరూపాలు, ధ్యానవనం ఉన్నాయి.

**శ్రీలంక ప్రభుత్వ సహకారం**

ఆచార్య నాగార్జునుని కాలం నుంచే శ్రీలంక-తెలంగాణ మధ్య మంచి ఆధ్యాత్మిక అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వంతో పాటు అక్కడ బౌద్ధులు బుద్ధవనంపై ప్రత్యేకమైన మక్కువ కనబరుస్తున్నారు. శ్రీలంక ప్రభుత్వం బుద్ధవనంలో 27 అడుగుల ప్రసిద్ధ అవుకన బుద్ధ విగ్రహం ప్రతిరూపాన్ని, ధర్మ గంటను కానుకగా అందించిన విషయం తెలిసిందే. బుద్ధవనంలో సింహళ విహార్ నిర్మాణానికి శ్రీలంక దేశం ఎంతగానో సహకరిస్తోంది. సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో ఇటీవల జరిపిన తవ్వకాల్లో అరుదైన తోరణాలు, ఆచార్య నాగార్జున ఆచారాల ఆధారాలు, సున్నపురాయి విగ్రహాలు వెలుగు చూశాయి. పెద్దపల్లి సమీపంలోని ధూళికట్టలో శాతవాహనుల పరిపాలన కాలం నాటి పురాతన బౌద్ధ స్తూపం ఉంది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో రాతితో నిర్మించిన స్తూపాలు, బౌద్ధ విహారాల అవశేషాలు టూరిస్టులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.

**ఆగ్నేయాసియా దేశాల మక్కువ**

ఆగ్నేయాసియా నుంచి వచ్చే థేరవాద బౌద్ధ యాత్రికులకు తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారేందుకు ఉన్న అవకాశాన్ని తెలంగాణ పర్యాటశాఖ వినియోగించుకోవాలని చూస్తోంది. థాయిలాండ్ టూరిస్టు సంస్థలు తెలంగాణతో కలిసి ఉమ్మడి టూర్ ప్యాకేజీలు, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆసక్తితో ఉన్నాయని టూరిజం కార్పొరేషన్ అధికారులు వివరించారు.

**నాగార్జునకొండ, ధూళికట్ట**

జైకా లాంటి జపాన్ సంస్థలు, జపనీస్ బౌద్ధవిహారాలు మన దేశంలో బౌద్ధ హెరిటేజ్ కారిడార్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాయి. జపాన్ బౌద్ధ పర్యాటకులను ఆకర్షించేందుకు మెడిటేషన్ కేంద్రాలు ఉపయోగపడనున్నాయి. ప్రాచీన చైనా యాత్రికుడు హూయాన్?త్సాంగ్ తన రచనల్లో తెలంగాణలోని నాగార్జునకొండ, ధూళికట్ట పరిసరాలను ప్రత్యేకంగా పేర్కొన్నారు. చైనాలోని మహాయాన బౌద్ధులకు నాగార్జునాచార్యుల సిద్ధాంతాలు శ్రేష్ఠమైనవి కావడంతో చైనా యాత్రికులకు బుద్ధవనం గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా మారనుంది.

**బౌద్ధులను ఆకట్టుకునేలా**

హుస్సేన్‌సాగర్‌లో జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ప్రతిమ ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా బుద్ధ విగ్రహాల్లో ఒకటిగా ప్రఖ్యాతి పొందింది. తెలంగాణ పురావస్తు శాఖ మ్యూజియంలో బౌద్ధ గ్యాలరీ ప్రత్యేకంగా ఉంది. ఇక్కడ శాతవాహన, ఇక్ష్వాకుల కాలం నాటి బౌద్ధ శిల్పాలు, శాసనాలు, నాణేలు ఉన్నాయి. ఫణిగిరి, అమరావతి తవ్వకాల్లో దొరికిన పవిత్ర ధాతువులు బౌద్ధ అవశేషాలు, ధాతు పేటికలు ఈ మ్యూజియంలో భద్రంగా ఉన్నాయి. ప్రపంచంలోని బౌద్ధులను ఆకట్టుకునేలా ఉన్న అవకాశాల సద్వినియోగం ద్వారా బౌద్ధ పర్యాటకాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటకశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. శంషాబాద్ ఎయిర్?పోర్ట్? నుంచి కొలంబో, బ్యాంకాక్, టోక్యో సహా ఇతర నగరాలకు నేరుగా విమాన రాకపోకలను మరింత విస్తరిస్తే పర్యాటకులను ఆకట్టుకోవచ్చని భావిస్తున్నారు.

## సంపాదకీయం

# మక్కా ఒప్పందం ముంచుతుందా...

పాకిస్తాన్ గత వారం సౌదీ అరేబియా, తుర్కియేలతో కలిసి ఒక కొత్త భద్రతా ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందాన్ని 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్' అని పిలుస్తున్నారు. ఒప్పందం, మిడిల్ ఈస్ట్‌లో రూపుదిద్దుకుంటున్న కొత్త భద్రతా వ్యవస్థలో పాకిస్తాన్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే ఆ ప్రాంతంలో దాని వ్యూహాత్మక ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.పాకిస్తాన్, సౌదీ అరేబియాల మధ్య ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కుదిరిన ఏడాదిలోపే ఈ మక్కా ఒప్పందం రూపుదిద్దుకుంది. భవిష్యత్తులో మరికొన్ని దేశాలు కూడా ఈ రక్షణ కూటమిలో చేరే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇది కచ్చితంగా పాకిస్తాన్‌కు కలిసివచ్చే అంశమే. భారత్‌పై సాధించిన పెద్ద దౌత్య విజయంగా దీన్ని చూపించుకోవడానికి పాకిస్తాన్ శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తుంది. అయినప్పటికీ, భారత్‌కు వ్యతిరేకంగా జరిగే ఏ ఉమ్మడి సైనిక చర్యలోనైనా పాల్గొనే ఉద్దేశం తుర్కియే, సౌదీ అరేబియాలకు ఉందని నేను అనుకోను. ఈ ఒప్పందంలో చేరడానికి ఆ రెండు దేశాలకు సొంత కారణాలు, వేర్వేరు ప్రయోజనాలు ఉన్నాయి" అని శ్యామ్ సరన్ అంటున్నారు."తుర్కియేతో పాకిస్తాన్ సంబంధాల కంటే, చైనాతో దాని సైనిక కూటమే భారత్‌కు అత్యంత ప్రమాదకరమైనదని నా ఉద్దేశం. దీనితో పాటు మనం ఆందోళన చెందాల్సిన మరో విషయం ఏంటంటే... అమెరికా మళ్లీ పాకిస్తాన్‌తో సన్నిహిత సైనిక సంబంధాలను ప్రారంభించడం. అమెరికా, చైనా రెండింటి మద్దతు మళ్లీ పాకిస్తాన్‌కు లభించడం అనేది మక్కా ఒప్పందం కంటే భారత్‌కు అత్యంత ఆందోళన కలిగించే అంశం" అని శ్యామ్ సరన్ విశ్లేషించారు.మక్కా ఒప్పందం వల్ల మధ్య ప్రాచ్యంలో ముస్లిం మెజారిటీ దేశమైన పాకిస్తాన్ ప్రభావం పెరుగుతుందని ఆగస్టు 12న ఫారిన్ పాలసీ అనే మ్యాగజీన్‌లో ప్రచురితమైన ఒక వ్యాసంలో థింక్ ట్యాంక్ 'అట్లాంటిక్ కౌన్సిల్' సౌత్ ఏషియా సీనియర్ ఫెలో మైకేల్ కుగెల్‌మన్ రాశారు."తమ దేశాన్ని ఒక బాధ్యతారాహిత్యమైన లేదా అస్థిరమైన భాగస్వామిగా కాకుండా, ప్రపంచస్థాయి శక్తిగా చూపించుకోవాలని పాకిస్తాన్ నాయకులు కోరుకుంటున్నారు. కాబట్టి ఇది వారికి చాలా ముఖ్యం. పైగా పాకిస్తాన్ వ్యూహాత్మక ప్రయోజనాలకు మిడిల్ ఈస్ట్ అత్యంత కీలకమైనది. అక్కడ దానికి ప్రధాన మిత్రదేశాలు ఉన్నాయి. పాకిస్తాన్ దిగుమతి చేసుకునే అధిక శాతం ఇంధనం అక్కడి నుంచే వస్తుంది. అలాగే లక్షల మంది పాకిస్తానీలు అక్కడ ఉపాధి పొందుతున్నారు" అని ఆ వ్యాసంలో కుగెల్‌మన్ పేర్కొన్నారు.అయితే, భారత్ పరంగా చూస్తే, ఈ ఒప్పందం వల్ల పాకిస్తాన్‌కు పెద్దగా ఒరిగేదేమీ ఉండదని ఆయన స్పష్టం చేశారు."సౌదీ అరేబియా, తుర్కియేలతో పాక్ కుదుర్చుకున్న ఈ ఒప్పందం పాకిస్తాన్‌కు తన సరిహద్దు భద్రతా విషయంలో ఉపయోగపడకపోవచ్చు. పాకిస్తాన్ భారత్‌తో గతంలోనూ, అలాగే నిరుడు జరిగిన ఘర్షణలతో సహా అనేక యుద్ధాలు చేసింది. ఇది కాకుండా, ఇప్పుడు అఫ్గానిస్తాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో కూడా తరచుగా సరిహద్దు ఘర్షణలు జరుగుతున్నాయి. కానీ అసలు నిజం ఏమిటంటే, పాకిస్తాన్ మిత్రదేశాలు దాని కోసం నేరుగా యుద్ధంలోకి దిగే అవకాశం లేదు" అని కుగెల్‌మన్ రాశారు.'ఒకవేళ పాకిస్తాన్‌పై భారత్ దాడి చేసినా.. భారత్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా ఆయుధాలు చేపడుతుందని అనుకోవడం అసంభవం. ఎందుకంటే, భారత్ కూడా సౌదీకి అత్యంత సన్నిహిత భాగస్వామి. తాలిబాన్ విషయంలోనూ దీని సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి.గత అక్టోబరులో అఫ్గానిస్తాన్ - పాకిస్తాన్ సరిహద్దుల్లో ఘర్షణలు చెలరేగాయి. సౌదీ అరేబియాతో ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కుదిరిన కొద్దికాలానికే ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయినప్పటికీ, సౌదీ అరేబియా ఆ ఒప్పందాన్ని అమలు చేస్తామని లేదా ఆ ఒప్పందం ప్రకారం ఈ ఘర్షణల్లో జోక్యం చేసుకుంటామని ఎప్పుడూ అనలేదు" అని మైకేల్ కుగెల్‌మన్ వివరించారు.ఇస్లాం పరంగా అత్యంత ప్రాముఖ్యత ఉన్న నగరంలో మూడు ప్రధాన ముస్లిం దేశాలు ఈ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దాంతో ఈ కూటమి భవిష్యత్తులో ఇతర ముస్లిం దేశాలను కూడా తనతో కలుపుకుని ముందుకు వెళ్తుందనే ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో ఈ కూటమి 'ముస్లిం నేటో' రూపాన్ని సంతరించుకుంటుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఈజిప్ట్, ఖతర్, అజర్‌బైజాన్, జోర్డాన్, సిరియా దేశాలు భవిష్యత్తులో ఈ కూటమి విస్తరణలో చేరే అవకాశమున్న సహజమైన భాగస్వాములని 'మిడిల్ ఈస్ట్ కౌన్సిల్ ఆన్ గ్లోబల్ అఫైర్స్' సీనియర్ నాన్-రెసిడెంట్ ఫెలో అలీ బాకిర్ అన్నారు.నేటోలో రెండో అతిపెద్ద సైనిక శక్తి ఉన్న దేశం తుర్కియే. ప్రపంచంలోనే ఏకైక ముస్లిం అణుశక్తి దేశం పాకిస్తాన్. ఇక సౌదీ అరేబియా అనేది అపారమైన చమురు, ఆర్థిక బలం, పాశ్చాత్య ఆయుధాలు ఉన్న దేశం. ఈ మూడు శక్తులు ఒకే వేదికపైకి రావడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.ఒకవేళ ఏదైనా దాడి జరిగినప్పుడు ఈ కొత్త కూటమి ఎలాంటి ఉమ్మడి చర్యలు తీసుకుంటుందనే దానిపై ఇప్పటికీ ఒక స్పష్టత లేదని 'అట్లాంటిక్ కౌన్సిల్' నాన్-రెసిడెంట్ సీనియర్ ఫెలో డానీ సిత్రినోవిచ్ అన్నారు.'ఈ సైనిక కూటమిలోని దేశాలకు ఒక ఉమ్మడి శత్రువు లేనప్పుడు రక్షణ రంగంలో పరస్పర సహకారం మాత్రమే సాధ్యమవుతుందని, ఉమ్మడి రక్షణ కూటమి సాధ్యం కాదని అన్నారు."సాధారణంగా ఉమ్మడి రక్షణ అనేది అందరికీ ఉన్న ఒకే ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఉంటుంది. ఉమ్మడి శత్రువు లేనప్పుడు రక్షణ రంగంలో పరస్పర సహకారం మాత్రమే పెరుగుతుంది. పాకిస్తాన్, తుర్కియే, సౌదీ అరేబియా దేశాలకు వేర్వేరు శత్రువులు ఉన్నారు. అందువల్ల ఈ ఒప్పందం తర్వాత ఆయుధాల తయారీ, వనరుల వినియోగంలో సహకారం పెరగవచ్చు. కానీ ఇది 'ముస్లిం నేటో'గా మాత్రం మారదు.సౌదీ-తుర్కియే-పాకిస్తాన్ రక్షణ ఒప్పందం కేవలం ప్రచారానికే పరిమితం. ఆచరణలో అంతగా ఉపయోగపడదు. పరస్పర రక్షణ ఒప్పందానికి 'ఉమ్మడి శత్రువు' ఉండటమే ప్రాథమిక సూత్రం. కానీ ఇక్కడ అలాంటి శత్రువే లేరు" అని హక్కానీ స్పష్టం చేశారు.తుర్కియే సైనిక పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా ఆధునిక డ్రోన్లను తయారు చేసే సామర్థ్యం దానికి ఉంది. కానీ, తన పొరుగున ఉన్న ఇజ్రాయెల్ సైనిక చర్యలపై అది ఆందోళన చెందుతోంది. ఈ మూడు దేశాల ఉమ్మడి భద్రతా ఒప్పందం ఉన్నంత మాత్రాన.. పాకిస్తాన్ వెళ్లి ఇరాన్ లేదా హూతీలపై యుద్ధం చేస్తుందని కానీ, లేదా భవిష్యత్తులో భారత్ - పాకిస్తాన్ యుద్ధం వస్తే తుర్కియే నేరుగా రంగంలోకి దిగుతుందని కానీ అనుకోకూడదు" అని ఆ కథనంలో స్టాన్లీ జోనీ రాశారు.

# వణుకు పుట్టిస్తున్న వైద్య ఖర్చులు

**ముంబై :** ఊహించని వైద్య ఖర్చులు తమకు ఒత్తిడిని కలిగిస్తున్నాయని 94 శాతం మంది భావిస్తున్నారని తాజా అధ్యయనంలో తేలింది. భారత్‌లో ఉద్యోగ భద్రత, ప్రపంచ అస్థిరత, ఇఓఎల కంటే కూడా పెరుగుతున్న మెడికల్ ఖర్చులే ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయని టాటా ఏఐజీకి చెందిన 'ది కార్పొరేట్ హెల్త్ ప్రొటెక్షన్ పల్స్ 2026' అధ్యయనంలో వెల్లడైంది. ఉద్యోగం కోల్పోతే దాదాపు ప్రతి 10 మందిలో ఏడుగురు 6 నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే ఆర్థికంగా నెట్టుకురాగలరు.ప్రొటెక్షన్ గ్యాప్ ? పని చేసే సంస్థ ఇచ్చే బీమాతో పాటు అదనపు ఆరోగ్య బీమా ఉండటం ముఖ్యమని 84 శాతం మంది భావిస్తున్నారు, అయినప్పటికీ దాదాపు సగం మంది ఉద్యోగులు పనిచేసే సంస్థ అందించే గ్రూప్ మెడికల్ కవర్ (జీఎంసీ) కాకుండా వ్యక్తిగత ఆరోగ్య బీమాను కలిగి లేరు. అవగాహన లోపం, తర్వాత కొనుగోలు చేద్దాంలే అనే అలవాటు వ్యక్తిగత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడానికి ప్రధాన అడ్డంకులుగా నిలుస్తున్నాయి. భారత శ్రామిక శక్తిపై ఆరోగ్య సంరక్షణ మోపుతున్న పెరుగుతున్న ఆర్థిక భారాన్ని కూడా ఈ అధ్యయనం తెలిపింది. ఊహించని వైద్య ఖర్చులు తమకు ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని ఇందులో పాల్గొన్న దాదాపు 94 శాతం మంది (రెస్పాండెంట్లు) తెలిపారు. ఉద్యోగం కోల్పోవడం లేదా కెరీర్ ఆగిపోవడం కంటే పెద్ద ఆందోళనగా మారింది. ఉద్యోగం లేకుండా ఒక ఏడాది కంటే ఎక్కువ రోజులు తాము ఆర్థికంగా నెట్టుకురాగలమని కేవలం 12% మంది మాత్రమే భావిస్తున్నారు. ఉద్యోగం కోల్పోయినప్పుడు దాదాపు ప్రతి 10 మందిలో ఏడుగురు కేవలం ఆరు నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే ఆర్థికంగా నిలదొక్కుకోగలమని చెప్పారు. దీర్ఘకాలం ఆదాయాన్ని కోల్పోవడాన్ని తట్టుకునేందుకు చాలా మంది కార్పొరేట్ ఉద్యోగులు సిద్ధంగా లేరని ఈ ఫలితాలు వెల్లడించాయి.కుటుంబానికి ఆరోగ్య బీమా, ఆసుపత్రి ఖర్చులు, జీవనశైలి వ్యాధులు, మానసిక ఆరోగ్యం, అత్యవసర పరిస్థితుల కోసం పొదుపు లేకపోవడం వంటివి కార్పొరేట్ భారత్‌లో ప్రధాన 5 ఆరోగ్య సంబంధిత ఆందోళనకర అంశాలుగా నిలిచాయి. ఉద్యోగం మారే సమయంలో ఆదాయం కోల్పోవడం, ఇఓఎలను మించి వైద్య ఖర్చులే అతిపెద్ద ఆర్థిక ఆందోళన అని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. రెస్పాండెంట్లలో ఉద్యోగం మారే సమయంలో అంతరాయం లేని ఆరోగ్య బీమా కవరేజ్ ముఖ్యం అని 88 శాతం మంది భావిస్తున్నప్పటికీ, మెడికల్ కవరేజీ కొనసాగింపును అందించే సొల్యూషన్స్ కేవలం 40%



మందికే తెలుసు. అంటే ఉద్యోగ మార్పు ఈ కీలక దశలో బీమా గురించి అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. "కార్పొరేట్ ఉద్యోగులు పని చేసే సంస్థ అందించే ఆరోగ్య బీమాను ఎలా చూస్తున్నారనేది అర్థం చేసుకోవడం. సన్నద్ధతలో ఇప్పటికీ ఉన్న లోటుపాట్లను గుర్తించడం ఈ అధ్యయనం ఉద్దేశ్యం. ఉద్యోగుల శ్రేయస్సుకు గ్రూప్ మెడికల్ కవర్ ముఖ్యమే అయినప్పటికీ, వైద్య అత్యవసర పరిస్థితి లేదా ఉద్యోగ మార్పు సమయంలో తమ కవరేజ్ ఏ మేరకు ఉంటుందో.. అది సరిపోతుందో లేదో చాలా మందికి క్లారిటీ లేదు. వైద్య ఖర్చులు పెరుగుతున్న కొద్దీ, అవగాహన, ఆర్థిక సన్నద్ధత మరింత ముఖ్యం. ఈ విశ్లేషణలు, ఉద్యోగులు తమ ఆరోగ్య రక్షణ అవసరాలపై సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి. ఆర్థికంగా నిలకడైన శ్రామిక శక్తిని నిర్మించడానికి యజమానులు, బీమా సంస్థలు, విధానకర్తల మధ్య మెరుగైన సహకారాన్ని పెంపొందిస్తాయని ఆశిస్తున్నట్లు" టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ రీటైల్ - హెల్త్ అండర్‌రైటింగ్ హెడ్ డాక్టర్ సంతోష్ పురి తెలిపారు.ఉద్యోగం చేసే సంస్థ అందించే గ్రూప్ మెడికల్ కవర్ (జీఎంసీ)ని నిశితంగా పరిశీలిస్తే కొన్ని విషయాలు బయటపడతాయి. కంపెనీ అందించే జీఎంసీతో పాటు అదనపు ఆరోగ్య కవరేజ్ కలిగి ఉండాలని 84% మంది నమ్ముతున్నప్పటికీ, యజమాని అందించే కవర్ కాకుండా దాదాపు సగం మంది (45 శాతం) ఎలాంటి అదనపు హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి లేరు. అదనపు ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడానికి అవగాహన లోపం, తర్వాత పాలసీ తీసుకుందామనే వైఖరి ప్రధాన అడ్డంకిగా ఉన్నట్లు వెల్లడైంది. ముఖ్యంగా 28-34 సంవత్సరాల వయస్సు గలవారిలో ఇది ఎక్కువగా ఉంది.ఈ అధ్యయనం ద్వారా ఉద్యోగులు తమ గ్రూప్ మెడికల్ కవరేజ్ (జీఎంసీ) పట్ల సంతృప్తిగా ఉన్నప్పటికీ, ఆ కవరేజ్ ఎంతవరకు సరిపోతుందనే దానిపై వారికి నమ్మకం లేదు. అత్యవసర ఆసుపత్రి చేరిక సమయంలో యజమాని అందించే జీఎంసీ ఒక్కటే సరిపోదని దాదాపు 75 శాతం మంది అంగీకరించారు. కంపెనీ అందించే ఆరోగ్య బీమా పరిధి, పరిమితులపై ఉద్యోగుల అవగాహనలో లోపాలను ఈ సర్వే వెలుగులోకి తెచ్చింది. యజమాని అందించే జీఎంసీ అన్ని ఫీచర్లు, ప్రయోజనాల గురించి తమకు పూర్తిగా తెలుసునని కేవలం 41 శాతం మంది ఉద్యోగులు చెప్పారు. ముంబై, హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, పుణే, కోల్‌కతా నగరాల్లో 28-55 సంవత్సరాల వయస్సు గల 748 మందికి పైగా కార్పొరేట్ ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొని తమ అభిప్రాయాలు షేర్ చేసుకున్నారు. అదనపు హెల్త్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడానికి కుటుంబ రక్షణే బలమైన ప్రేరణగా నిలుస్తోంది. టాప్-అప్ ప్లాన్‌ను పరిశీలిస్తున్నప్పుడు తాము చూసే అత్యంత ముఖ్యమైన ఫీచర్లుగా ఎక్కువ బీమా మొత్తం, కుటుంబ సభ్యులకు కవరేజ్, ఉద్యోగం మారే సమయంలో కవరేజ్ కొనసాగింపు ఉండాలని కోరుకుంటున్నట్లు రెస్పాండెంట్లు పేర్కొన్నారు.

# ఒకప్పుడు సినిమా చూడటం అంటే...

ఈ రోజుల్లోలా ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకుని, ఏసీలో హాయిగా కూర్చొని సినిమా చూడటం కాదు. అదో యుద్ధం... అదో పండుగ... అదో మధురమైన అనుభవం... అప్పట్లో టికెట్ ధరలు కూడా భలేగా ఉండేవి. నేల -- 60 పైసలు, బెంచి -- ఒక రూపాయి, కుర్చీ -- రూపాయి పావలా. నిజానికి సినిమా చూడ్డానికి టికెట్ దొరకడం గొప్ప కాదు... లోపల కూర్చోడానికి చోటు దొరకడం అసలైన విజయం... థియేటర్ యాజమాన్యానికి ఒకటే సూత్రం. "టికెట్లు అమ్ముతూనే ఉండాలి!" నేలంతా నిండిపోయి, ఒకరి భుజాలపై ఇంకొకరు కూర్చున్నా బుకింగ్ ఆగకూడదు. లోపల తోపులాటలు, అరుపులు, చిన్నపాటి యుద్ధాలు జరిగినా గేట్‌కీపర్ మాత్రం ఏమాత్రం కదిలేవాడు కాదు. అలా టిక్కట్లు కట్ చేస్తూనే ఉండేవాడు.

నేల క్లాస్‌లో అయితే కూర్చోడానికి చోటు దొరకక కొందరు తెర ముందు ఉన్న అరుగు మీదే కూర్చుని, కొండంత పెద్దగా కనిపించే హీరో, హీరోయిన్ ల ముఖాల్ని చూస్తూ సినిమా చూసేవారు. సినిమా మొదలయ్యేలోపు ఆడవారి మధ్య జరిగే మాటల యుద్ధాలు, జుట్టు పట్టుకుని కింద పడేసే సంఘటనలు కూడా ఆ రోజుల్లో మామూలే !

సినిమా మొదలైతే మరో లోకం మొదలయ్యేది. హీరో తెరపైకి వచ్చి కత్తి తిప్పితే చాలు ఈలలే ఈలాలు ... ఇక హీరోయిన్ తో పాట మొదలైతే .. వాళ్ళే హీరోల్లా కలలు కనేవారు

అంతలోనే...

"సోడా...గోలీ సోడా..."

"చాయ్ ...కాఫీ "

"జంతికలు ..చెగోడీలు "

"శనగలు..వేడి శనక్కాయలు ."

అంటూ రాగాలాపన చేస్తూ అమ్మేవాళ్ళ గోల. కీచ్చ్ మనె గోలీ సోడా శబ్దం... తుప్పుపట్టిన పావుతో శనగలు కొలిచే తీరు...వీళ్ళ మధ్య పొగరాయుళ్ళు గుప్పు గుప్పుమని పీల్చి వదిలే ఘాటైన దూమపాన వాసనలు ... ఇవన్నీ సినిమాకంటే తక్కువ వినోదం కాదు!



అయితే అసలు హీరోలు మరోటి ఉండేవి ... అవే బెంచీల్లో రాజ్యమేలే నల్లులు. ప్రేక్షకులు కూర్చోగానే కుటుంబ సమేతంగా వచ్చి దాడి చేసేవి. వాటి కాట్లకు, దురద భరించలేక గోక్కుంటుంటే వెనక నుంచి "కూచో... తెర కనిపించడం లేదు!" అనే అరుపులు. కొంతమంది అనుభవజ్ఞులు మాత్రం అగ్గిపుల్ల గీసి బెంచి సందుల్లో తిప్పేవారు. దాంతో కొన్ని నల్లులు వీరమరణం పొందేవి. మిగిలినవి ప్రతీకార యాత్ర మొదలుపెట్టి మరింత గట్టిగా కుట్టేవి. అప్పుడు బెంచీలపై ప్రేక్షకుల డ్యాన్సులు చూస్తే సినిమాలో ఉన్న పాటలకంటే ఎక్కువ వినోదాన్ని కలిగించేవి.

బాల్కనీకి వెళ్తే ఇంకో కథ. చిరిగిపోయిన కుర్చీల్లోంచి కొబ్బరి పీచు బయటకు తొంగిచూస్తూ ఉండేది. ఇక్కడ నల్లులు తక్కువే... కానీ మేకులు ఎక్కువ. లేచేటప్పుడు పేంటు గాని ,షర్ట్ గాని, చీర గాని చిరిగి "పర్ర్" మనే శబ్దం వినిపించేది. దెబ్బతో సినిమా చూసిన మజా అంతా పోయేది.

ఇక ఫ్యాన్లు అయితే తమదైన స్టైల్‌లో తిరిగేవి. గాలి కంటే "గీక్... గీక్..." అనే శబ్దమే ఎక్కువ. అవి ఊడి తలపై పడకపోతే అదే అదృష్టంగా భావించేవారు.

కొన్నిసార్లు మధ్యలో కరెంటు పోతే... థియేటర్ మొత్తం ఈలలతో మార్మోగేది. జనరేటర్లు లేని రోజులు... కరెంటు వస్తే సినిమా... రాకపోతే పాస్ ఇచ్చి "రేపు రండి" అనేవారు. మరుసటి రోజు అదే ఉత్సాహంతో మళ్లీ వచ్చేవారు.

ఏడాది తిరిగి తిరిగి ఊరికి వచ్చే పాత ప్రింట్లు... తెరంతా గీతలు... మధ్యలో ఫిల్మ్ తెగిపోవడం... అయినా ప్రేక్షకుల ఆనందం మాత్రం ఏమాత్రం తగ్గేది కాదు.

ఈ రోజుల్లో రిక్లైనర్ సీట్లు, డాల్బీ సౌండ్, ఏసీ, ఆన్‌లైన్ బుకింగ్, పాప్‌కార్న్... అన్నీ ఉన్నాయి. కానీ అప్పటి ఆ కేరింతలు... ఆ ఈలలు... ఆ తోపులాటలు... ఆ అమాయకపు ఆనందం మాత్రం కనిపించడం లేదు.

సౌకర్యాలు పెరిగాయి... కానీ ఆ సరదాలు తగ్గిపోయాయి . ఎందుకంటే ఆనందం థియేటర్‌లో కాదు... అప్పటి మనుషుల మనసుల్లో ఉండేది.

అందుకే...ఆ రోజుల్లో

అదో అందమైన సినిమా ప్రపంచం... ..అదో చెప్పలేని ఆనందం... నిజంగానే అది ఓ గోల్డెన్ ఎరా!"

ఇష్టమైన జ్ఞాపకాలు వయసు పెరిగే కొద్దీ మరింత మధురమవుతాయి. ఈ కథనం కూడా అలాంటి ఓ పాతకాలపు నవ్వుల ప్రయాణం.

కొలనుపాక కుమారస్వామి
99637 20669, వరంగల్.

# పిల్లల కోసం...ఆంధ్రను మించి తమిళనాడు

**చెన్నై :** ప్పటి వరకు ఇద్దరే ముద్దు అని ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వాలు ఇప్పుడు ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని ప్రోత్సహిస్తున్నాయి. మూడో బిడ్డ పుడితే నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పుడు అదే బాటలో వెళ్తున్న తమిళనాడు సీఎం విజయ్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు విజయ ప్రభుత్వం, మూడో బిడ్డ పుట్టినప్పుడు ఇచ్చే ప్రసూతి సెలవును 12 వారాల నుంచి 365 రోజులకు అంటే ఒక ఏడాదికి పెంచింది. రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులకు పెద్ద ఉపశమనం కల్పించింది. అసెంబ్లీలో శాఖాపరమైన డిమాండ్లపై జరిగిన చర్చ సందర్భంగా తమిళనాడు మంత్రి డి. శరత్‌కుమార్ ఈ ప్రకటన చేశారు. ఇప్పటివరకు మొదటి ఇద్దరు పిల్లలకు మాత్రమే 365 రోజుల సెలవు ఇచ్చేవారని, మూడో బిడ్డకు ఈ పరిమితి 12 వారాలుగా ఉండేదని, ఇప్పుడు రెండింటినీ సమానం చేశామని ఆయన తెలిపారు.తమిళనాడు అసెంబ్లీలో ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ, ప్రభుత్వం సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఒక మంత్రి తెలిపారు. త్వరలో అధికారిక ప్రభుత్వ ఉత్తర్వు జారీ అవుతాయి. ౫.ప్రస్తుత నిబంధనల ప్రకారం, ఇద్దరికంటే తక్కువ మంది పిల్లలు ఉన్న సాధారణ మహిళా ఉద్యోగులు మాత్రమే 365 రోజుల ప్రసూతి సెలవుకు అర్హులు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రసూతి సెలవు కాలాన్ని క్రమంగా పెంచుతూ వచ్చింది. ప్రారంభంలో ఉన్న 90 రోజుల సెలవును 2011లో ఆరు నెలలకు, ఆ తర్వాత 2016లో తొమ్మిది నెలలకు, జూలై 2021లో పూర్తి 365 రోజులకు (ఒక సంవత్సరం) పెంచారు.సుప్రీంకోర్టు ఆదేశాలు,రాష్ట్ర ప్రభుత్వ సవరణల ప్రకారం, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలున్న మహిళా ఉద్యోగులకు కేవలం 12 వారాల (84 రోజుల) పూర్తి వేతనంతో కూడిన ప్రసూతి సెలవు మాత్రమే లభించేది. ఇప్పుడు విజయ్ ప్రభుత్వం, మూడో బిడ్డకు కూడా వర్తించే విధంగా ఒక సంవత్సరం ప్రసూతి సెలవును ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్ చాలా కాలం నుంచి అనురిస్తున్న జనాభా నియంత్రణ విధానాన్ని భిన్నంగా చంద్రబాబు గతంలోనే వరాలు ప్రకటించారు. జనాభా నియంత్రణ వల్ల భవిష్యత్‌లో దేశం అనేక సమస్యలను ఎదుర్కోబోతోందని అందుకే జనాభా అవసరమని చెప్పుకొస్తున్నారు. పిల్లలను భారంగా కాకుండా సంపదగా భావించాలని సూచించారు. అందుకే ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ పిలుపునిచ్చారు. దీని కోసం ప్రభుత్వమే ఆర్థిక సాయం చేస్తుందని వెల్లడించారు. మూడో బిడ్డను కంటే 30వేలు నాల్గో బిడ్డను కంటే 40వేలు తల్లుల ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు.

## డ్రైనేజీ పనులంటూ చేశారు... రోడ్డును మరిచారు

**- మురుగు వాసనతో సతమతమవుతున్న సిద్ధార్థ కాలనీవాసులు..**

**దమ్మాయిగూడ, ఆగస్టు 20: (వార్త ప్రతినిధి)**





దమ్మైగూడ లోని సిద్ధార్థ నగర్ కాలనీ కి వెళ్లే ప్రధాన రహదారి సాయి సిద్ధార్థ హై స్కూల్ వరకు గత నెలలో డ్రైనేజీ పనులు అంటూ రోడ్డును తవ్వి పైపులు వేశారు కానీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ పైపులను కొన్ని కలిపి కొన్ని కల్పకపోవడంతో పాత డ్రైనేజ్ లో నుండి మురుగునీరు రోడ్లపై నిలవడంతో దారిలో వెళ్లే ప్రజలకు మురుకు వాసనతో పాటు రాకపోకల కు రోడ్డు అద్వానంగా తయారయింది అని ఇక్కడి కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారడంతో బైక్ మీద వెళ్లే వాహనదారులు బురదలో పడి కింద పడిపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ దారి సిద్ధార్థ హై స్కూల్ యాజమాన్యం కూడా పట్టించుకోవడంలేదని వాళ్ల బస్సులే రద్దీగా తిరగడుతున్నాయి ఆ బస్సుల వల్లనే డ్రైనేజీ పైపులు పగిలిపోతున్నాయని బస్సులో కూడా రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారని ఇటు తల్లిదండ్రులు అటు కాలనీవాసులు ఇబ్బందికరంగా మారడంతో ఎవరికి చెప్తే ఏం లాభం ఇప్పటికీ రెండు నెలలు గడుస్తుంది ఇంకా ఎన్నిరోజులు పడుతుందో తెలియదని అంటున్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సీనియర్ కాంగ్రెస్ నేతకు పరామర్శ

**- భాస్కర్ చారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**

**- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన**

**- భాస్కర్ చారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**

**- తెలంగాణ రాష్ట్ర ఏఐపీసీ అధ్యక్షులు, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగస్టు 20 మీ వార్త**




అనారోగ్యంతో హైదరాబాద్‌లోని పయనీర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ చారిని తెలంగాణ రాష్ట్ర ఏఐపీసీ అధ్యక్షులు, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పరామర్శించారు. భాస్కర్ చారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న డాక్టర్ ఆదిత్య రెడ్డి.. ప్రస్తుతం అందుతున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. ఆయనకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులకు సూచించారు. అనంతరం భాస్కర్ చారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని సాధారణ జీవితానికి తిరిగి రావాలని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నిధుల మంజూరి కొరకై వినతి

**లక్ష్మణ్ చందా, ఆగష్టు 20(మీ వార్త న్యూస్)**





నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో లక్ష్మణచందా మండల నాయకులు హైదరాబాద్ లోని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు కి కలిసి వినతి పత్రం సమర్పించారు....

లక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ ఆలయ ప్రహరీ గోడ కి సంబంధించి 14 లక్షల రూపాయలు, మునిపెల్లి గణపతి మందిరానికి ఫ్లోరింగ్ మరియు ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి 15 లక్షలు పార్ పల్లి శ్రీకృష్ణ ఆశ్రమ ప్రహరి గోడ కి 23 లక్షలు మరియు బాబాపూర్ మల్లన్న స్వామి ఆలయానికి 4 లక్షల రూపాయలు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన దేవదాయ శాఖ కమిషనర్ త్వరలోనే నిధుల మంజూరు కి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామిరెడ్డి లక్ష్మణ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్ర నరేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అబ్బిడి ప్రతాపరెడ్డి, సిరిపురం నాగేష్,బిట్లింగ్ రజనీకాంత్,గుర్రాల లింగారెడ్డి,మైనార్టీ మండల అధ్యక్షులు అస్గర్,ఠాకూర్ కిరణ్, తునికి నారాయణ, భీమేష్,సిరిపురం ఆనంద్, మంగళ్ పెల్లి గంగాధర్, ఆలుగొట్టు నరేష్, గొల్ల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## చెత్త డబ్బాల పంపిణీ కార్యక్రమం చామనపల్లి గ్రామంలో

**లక్ష్మణ్ చందా, ఆగష్టు 20(మీ వార్త న్యూస్)**




మండల కేంద్రంలోని చామనపల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామ సర్పంచ్ ఐట్ల లక్ష్మీ సుదర్శన్ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త సంబంధించిన డబ్బాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాసాగర్, సిఏ నవీన్, వార్డ్ నెంబర్ గోలి వినోద్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అంగన్‌వాడీ చిన్నారులకు డిజిటల్ కానుక...స్మార్ట్ టీవీతో చదువుల్లో కొత్త వెలుగులు

**- చిన్నారుల మధ్య కౌన్సిలర్ శ్రీకర్‌గౌడ్ సందడి...ఆప్యాయతకు అద్దం పట్టిన కార్యక్రమం**

**- పిల్లలతో కాసేపు గడిపిన కౌన్సిలర్... ఆనందంలో మునిగిన చిన్నారులు**

**- ఒడిలోకి తీసుకుని ముద్దాడుతూ... చాక్లెట్లు పంచుతూ చిన్నారులతో ఆత్మీయత**

**- చదువుతో పాటు ఆటపాటలు...అంగన్‌వాడీలో సాంకేతిక హంగులు**

**- అంగన్‌వాడీ చిన్నారుల కోసం మరో ముందడుగు...కౌన్సిలర్ శ్రీకర్‌గౌడ్ సేవాభావం**

**- చిన్నారుల ఆనందమే లక్ష్యంగా...విద్యకు సాంకేతికత జోడింపు**

**- పిల్లల నవ్వుల్లో కనిపించిన కౌన్సిలర్ ఆప్యాయత**

**- 23వ వార్డు కౌన్సిలర్ పలస శ్రీకర్ గౌడ్ ( చింటూ )**

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగష్టు 20 మీ వార్త**






వనపర్తి పట్టణం 23వ వార్డులో అంగన్వాడీ సెంటర్లో ప్రాథమిక విద్యకు చిన్నారులే దేశ భవిష్యత్తు వారి విద్యాభివృద్ధికి చిన్న వయసు నుంచే సరైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ ఆలోచనతో 23వ వార్డు కౌన్సిలర్ పలుస శ్రీకర్‌గౌడ్ అంగన్‌వాడీ చిన్నారుల పట్ల ఆప్యాయత చాటుకోవడంతో పాటు వారి విద్యకు ఉపయోగపడేలా స్మార్ట్ టీవీని అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ శ్రీకర్‌గౌడ్ ముందుగా చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. పిల్లలతో కాసేపు ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు ఫైవ్‌స్టార్ చాక్లెట్లు పంచారు. పిల్లలను ప్రేమగా తన ఒడిలోకి తీసుకుని ముద్దాడుతూ వారితో సరదాగా గడిపారు. కౌన్సిలర్ తమతో కలిసి ఆడుతూ, మాట్లాడటంతో చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు విరబూశాయి. చదువుతో పాటు చిన్నారుల ఆనందానికి ప్రాధాన్యం. చిన్నారులకు పాఠ్యాంశాలను సులభంగా, ఆసక్తికరంగా బోధించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని శ్రీకర్‌గౌడ్ తెలిపారు. అందులో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రానికి 32 అంగుళాల స్మార్ట్ టీవీని అందజేశారు. స్మార్ట్ టీవీ ద్వారా అక్షరాలు, అంకెలు, రంగులు, పద్యాలు, కథలు, విద్యా సంబంధిత వీడియోలు, చిన్నారులలో అవగాహన పెంచే కార్యక్రమాలను ప్రదర్శించవచ్చని తెలిపారు. దీంతో పిల్లలు ఆటపాటలతో పాటు చూసి నేర్చుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో సందడి...**

స్మార్ట్ టీవీని అందజేసిన అనంతరం చిన్నారులకు దాని ద్వారా విద్యా కార్యక్రమాలను చూపించారు. టీవీలో కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న చిన్నారులను చూసి కౌన్సిలర్ సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారులతో కలిసి కొద్దిసేపు గడిపి వారిని ఉత్సాహపరిచారు. పిల్లలకు ఇచ్చే ప్రతి మంచి సదుపాయం వారి భవిష్యత్తుకు పెట్టుబడే అనే భావనతో వార్డులో చిన్నారుల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని శ్రీకర్‌గౌడ్ తెలిపారు. సాంకేతికతతో చిన్నారులకు మరింత చేరువగా విద్య,అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పోషణకు మాత్రమే పరిమితం కాకుండా చిన్నారుల్లో ప్రాథమిక విద్యా నైపుణ్యాలు, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించే కేంద్రాలుగా మరింత అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. పిల్లలు ఆనందంగా నేర్చుకునేలా వాతావరణం ఉండాలని, అందుకు అవసరమైన సహకారం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

**కౌన్సిలర్ ఆప్యాయతకు మురిసిన చిన్నారులు...**

చాక్లెట్లు పంచడం, పిల్లలను ఒడిలోకి తీసుకోవడం, వారితో సరదాగా మాట్లాడటం వంటి ఆప్యాయతతో కూడిన చర్యలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కౌన్సిలర్ శ్రీకర్‌గౌడ్ చిన్నారులతో కలిసిపోయిన తీరు అక్కడున్న వారిని ఆకట్టుకుంది. అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ. చిన్నారుల విద్య, ఆనందం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని స్మార్ట్ టీవీ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీడీపీఓ అమృతమ్మ, ఏసీడీపీఓ శ్రీలిఖిత, సూపర్‌వైజర్ భారతమ్మ, అంగన్‌వాడీ టీచర్ రామచంద్రమ్మ, సబ్బిరెడ్డి రవీందర్‌రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎంట్ల శ్రీనివాసులు, ఎస్. రాము,వార్డు ప్రజలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# శక్తి స్కీమ్ పై విద్యార్థుల భగ్గుమంటున్న ఆగ్రహం


**- పాలిటెక్నిక్ విద్యార్థుల క్యాంప్ ఆఫీస్ ముట్టడి**

**- లేటరల్ ఎంట్రీపై స్పష్టత ఇవ్వాలంటూ భారీ నిరసన**

**- గేటు బయటే బైఠాయించిన విద్యార్థులు.. ఎమ్మెల్యే బయటకు వచ్చే వరకు ఆందోళన**

**- విద్యార్థుల సమస్యలు విన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉన్నతాధికారులతో చర్చిస్తామని హామీ**

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగష్టు 20 మీ వార్త**







పాలిటెక్నిక్ విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను ప్రభావితం చేసే శక్తి స్కీమ్‌ను ప్రభుత్వం పునఃపరిశీలించి ఎత్తివేయాలి. డిప్లొమా విద్యార్థులకు టీజీ ఈసెట్ ద్వారా బిటెక్ లో లేటరల్ ఎంట్రీ అవకాశాన్ని నిరంతరంగా కొనసాగించాలి. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం స్పష్టమైన లిఖిత పూర్వక హామీ ఇవ్వాలి అని విద్యార్థులు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో క్యాంప్ ఆఫీస్ వద్దకు చేరుకుని నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే బయటకు వచ్చే వరకు గేటు వద్దే ఉండి తమ డిమాండ్లను వినిపించారు. కొంతసేపటి అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి విద్యార్థుల వద్దకు వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతినిధులతో మాట్లాడి వారి అభ్యంతరాలు, డిమాండ్లను విన్నారు. అనంతరం ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**పేద విద్యార్థులకు బీటెక్ మార్గం.. లేటరల్ ఎంట్రీపై ఆందోళన...**

పాలిటెక్నిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారే. నేరుగా బీటెక్ చదివించే స్తోమత లేని తల్లిదండ్రులకు పాలిటెక్నిక్ తర్వాత లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్‌లో చేరే అవకాశం ఒక ప్రత్యామ్నాయ మార్గంగా ఉంటుందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

డిప్లొమా పూర్తిచేసిన తర్వాత టీజీ ఈసెట్ ద్వారా బీటెక్‌లో ప్రవేశం పొందే అవకాశంపై స్పష్టత ఇవ్వాలని విద్యార్థులు కోరారు. ఈ మార్గానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**విద్యపై సమగ్ర కమిటీ అవసరం...**

విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సమగ్ర అధ్యయనం అవసరమని అన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్, టెన్త్, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించేలా సీనియర్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర నివేదిక రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఏ విధమైన సౌకర్యాలు అవసరం, హాస్టళ్లలో పరిస్థితులు ఎలా ఉన్నాయి, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎలాంటి అవకాశాలు కల్పించాలి, అనే అంశాలను కమిటీ అధ్యయనం చేయాల్సి ఉంటుందని తెలిపారు.

**జపాన్, జర్మనీ విద్యా విధానాలను అధ్యయనం చేయాలి...**

తెలంగాణ విద్యా విధానాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లోని విద్యా విధానాలను కూడా అధ్యయనం చేయాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. జపాన్, ఇండోనేషియా, జర్మనీ, యూరప్ దేశాల్లో అమలవుతున్న విద్యా విధానాలను పరిశీలించి.. అక్కడి విధానాల్లోని మంచి అంశాలను తెలంగాణలో అమలు చేసే అవకాశాలను అధ్యయనం చేయాలని సూచించారు. అవసరమైతే కమిటీ సభ్యులతో పాటు టీచర్లు, హెడ్‌మాస్టర్లు, ప్రిన్సిపాళ్లను కూడా విదేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాలను అధ్యయనం చేయించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**అందరూ ఇంజనీర్లు కావాల్సిన అవసరం లేదు...**

విద్యార్థులంతా ఒకే రంగం వైపు వెళ్లాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే అన్నారు. ఇంజనీరింగ్‌తో పాటు వివిధ సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ఆసక్తి, నైపుణ్యం, ఉద్యోగ అవకాశాలను బట్టి వివిధ రంగాల్లో చదువుకునే అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ చదివిన ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన ఉద్యోగం లభించదని, అందుకే విద్యార్థులకు భిన్నమైన విద్యా మార్గాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు.

**విద్యార్థుల డిమాండ్లపై హామీ...**

విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే మేఘారెడ్డి వారికి భరోసా ఇచ్చారు. వారి సమస్యలను సంబంధిత ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్యాంప్ ఆఫీస్ వద్ద విద్యార్థుల నిరసన ఎమ్మెల్యే స్వయంగా బయటకు వచ్చి సమస్యలు వినడం హామీ ఇవ్వడంతో ఆందోళనకు తాత్కాలికంగా తెరపడింది.

**విద్యార్థుల ప్రధాన డిమాండ్లు...**

-పాలిటెక్నిక్ డిప్లొమాను సాంకేతిక విద్యా అర్హతగా కొనసాగించాలి.

- టీజీ ఈసెట్ లేటరల్ ఎంట్రీని కొనసాగించాలి.

- జిఓ 97పై ప్రభుత్వం స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇవ్వాలి.

- పాలిటెక్నిక్ కళాశాలలను ఇతర సంస్థల్లో విలీనం చేసే ముందు విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులతో చర్చించాలి.

- ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టళ్లు, ల్యాబొరేటరీలు, ఉద్యోగ అవకాశాలపై సమగ్ర నివేదిక విడుదల చేయాలి. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కావడంతో ప్రభుత్వం స్పష్టమైన విధాన ప్రకటన చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ అమలుపై ఇప్పుడు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆసక్తి నెలకొంది...

# టీబీ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

- ప్రతి మంగళ, శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమం నిర్వహించాలి
- అనుమానిత కేసులను గుర్తించి పరీక్షలు చేయాలి
- టీబీ రహిత వనపర్తికి ప్రజల భాగస్వామ్యం అవసరం
- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. భాస్కర్ నాయక్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగస్టు 20 మీ వార్త





వనపర్తి : జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. భాస్కర్ నాయక్ తెలిపారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి లక్షణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. టీబీ నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికీ సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దోమల నివారణపై ప్రత్యేక దృష్టి, జిల్లాలో ప్రతి మంగళవారం, శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు డీఎంహెచ్వో తెలిపారు. ఇళ్ల పరిసరాలు, కార్యాలయాలు, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి తొలగించాలని సూచించారు. నీటి నిల్వల కారణంగా దోమలు వృద్ధి చెందకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ, ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్నారు. ఫీల్డ్ సిబ్బంది తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బంది పనితీరును అధికారులు పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ అధికారి డా. వంశీ, డా. మంజుల, పీఓ, సబ్‌యూనిట్ ఆఫీసర్ ఓంప్రకాష్‌తో పాటు ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు...

# కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనాన్ని తక్షణమే అమలు చేయాలి..

- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజన్న

నిర్మల్ జిల్లా, ఆగష్టు 20(మీ వార్త న్యూస్)




చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనిసవేతనంగా ఉండాలని,కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీ యూ సి ఐ జాతీయ కమిటి పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోనీ, గాంధీ పార్క్ నుండి ఆర్ డి వో కార్యాలయం వరకు కార్మికులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆర్ డి వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీ యూ సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజన్న మాట్లాడుతూ.. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనంగా ఉండాలని,కార్మికులు వారి కుటుంబాలు కేవలం పేదరికంలో జీవించే స్థాయిలో దానిని నిర్ణయించకూడదని, టీ యూ సి ఐ గా కోరుతున్నామన్నారు. కార్మికుని ప్రాథమిక అవసరాలను తీర్చడానికి వారి ఆరోగ్యం పని సామర్థ్యం,గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి సరిపోయేలా ఉండాలని అన్నారు. ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా మే 2026 నాటికి నెలకు 39,373/- రూ.లను అవసరాల ఆధారిత కనిసవేతంగా టీ యూ సి ఐ నిర్ణయించిందని తెలిపారు. కాబట్టి దీనినే కనీస వేతనంగా అమలు చేయాలని ఆర్థిక ద్రవ్యోల్బణం నుండి కార్మికుల కొనుగోలు శక్తిని రక్షించడానికి తగిన వి డి ఏ ను జోడించాలని టీ యూ సి ఐ ప్రతిపాదిస్తుందని పేర్కొన్నారు.
ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అవసరాల ఆధారిత కనీస వేతన సూత్రాన్ని నిజాయితీగా అమలు చేయాలని టీ యూ సి ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు.
కార్మికులు వారి కుటుంబాల సంక్షేమం దృష్ట్యా ఈ అంశానికి తగిన,అత్యవసర ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ యూ సి ఐ జిల్లా అధ్యక్షులు ఎం . బక్కన్న,జిల్లా కార్యదర్శి ఆర్ . రామలక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు వా.గంగన్న, సహాయ కార్యదర్శి ఎం .డి . గఫూర్, జిల్లా నాయకులు కె.లక్ష్మి, వి.గోదావరి,
ఏ ఐ యూ కే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేందర్, టీ యూ సి ఐ నాయకులు గంగామని,రవి,రేష్మా,లింగన్న,పోశెట్టి, మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఘనంగా మహంకాళి బోనాలు..!





----ముఖ్యఅతిథులుగా హాజరైన వజ్రేష్ యాదవ్ , పరమేశ్వర్ రెడ్డి , రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, ఆగస్టు 20 ( మన మీ వార్త):



ఉప్పల్‌లో మహంకాళి ,ఈదమ్మ అమ్మవారి బోనాలు సందడిగా జరిగాయి. గురువారం బోనాలను పురస్కరించుకొని శ్రీ మహంకాళి అమ్మవారికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి , ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి లు శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులతోనూ కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నేతలందరినీ ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు ఘనంగా సత్కరించారు.

----అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి: పరమేశ్వర్‌రెడ్డి

అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. బోనాలను పురస్కరించుకొని రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిగారు ఆలయ కమిటీలకు ప్రత్యేక నిధులను మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు , నాయకులు పాల్గొన్నారు

## 20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయండి

.... గ్రామ కంటంలో నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వండి
....... భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు
...... వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేత
..... తోటకూర వజ్రేష్ యాదవ్, శాంతి కోటేష్ గౌడ్

జవహర్ నగర్ ఆగస్టు 20: (వార్త ప్రతినిధి)



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ బుధవారం కమిషనర్ ను కలిశారు. జవహర్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో దెబ్బతిన్న డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్లను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 20 కోట్లతో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేందుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను పరిశీలించి త్వరలో నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామకంఠ పరిధిలో, పాత ఇళ్లకు ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వాలని కూడా వినతిపత్రంలో కోరారు. అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, మాట్లా వినయ్, బొబ్బిలి మంజుల, విజయరాయ్, గాజ్వేల్ శంకర్, వెంకటేశ్వర్, సుబ్రహ్మణ్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను సత్కరించిన ఆలయ కమిటీ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి



ఉప్పల్, ఆగస్టు 20 ( మన మీ వార్త):



మహంకాళి బోనాల పండుగను పురస్కరించుకుని ఉప్పల్ శ్రీ మహంకాళి దేవస్థానం చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు గురువారం ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెల్కల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు, సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఇడపాక సురేష్, బోడ ప్రవీణ్, కదుకూరి ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యాకూబ్ పాషా, నెమ్మది వెంకన్న, దేవా తదితరులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర్ లో రాజీవ్ గాంధీ విగ్రహం నివాళులు అర్పించిన పీసీసీ అధ్యక్షులు ..

మన మీ వార్త న్యూస్, ఆగష్టు 20, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో హనుమాన్ జంక్షన్ వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పీసీసీ చీఫ్ నివాళులు అర్పించారు. దేశాభివృద్ధికి చేసిన సేవలను, యువత, సాంకేతిక రంగం, స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఆయన దూరదృష్టిని టీపీసీసీ చీఫ్ స్మరించుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కార్పొరేషన్ ఛైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీ-8 కెనాల్ పరిధిలో పర్యటించిన మంత్రి జూపల్లి

- కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలకు నీటి విడుదలపై ఆరా
- ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలి... నీటిని వృథా చేయొద్దు
- కాల్వలపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగస్టు 20 మీ వార్త







కొల్లాపూర్ : కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన డీ-8 కెనాల్ పరిధిలోని కాల్వలను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బైక్‌పై తిరుగుతూ స్వయంగా పరిశీలించారు. తూడుకుర్తి దగ్గర ప్రధాన కాల్వ నుండి సాకర్‌పల్లి, ఏదుట్ల, గోపాలపేట, రేమద్దుల, సింగాయిపల్లి, తురకపల్లి, గోపులపురం కాల్వలను పరిశీలించి నీటి ప్రవాహం, కాల్వల పరిస్థితిని పర్యవేక్షించారు. కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలకు విడుదల చేస్తున్న నీరు, ఆయకట్టు పరిస్థితిపై సాగునీటిపారుదల శాఖ అధికారులను మంత్రి ఆరా తీశారు. ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు చేరుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాలని మంత్రి సూచించారు. నీటిని ఏమాత్రం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ అధిక విస్తీర్ణంలో పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలకు నీటి విడుదల, నీటి ప్రవాహం, ఆయకట్టు పరిస్థితిపై సాగునీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. నీరు వృథా కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవడంతో పాటు, ఆయకట్టు చివరి భూములకు సైతం సక్రమంగా నీరు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ , కోడేరు మాజీ ఎంపీపీ రామ్మోహన్ రావు, సాగునీటిపారుదల శాఖ అధికారులు, పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## అభివృద్ధిలో దూసుకుపోతున్న బీరప్పగడ్డ డివిజన్: బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

- రూ.59 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన బన్నాల





**బీరప్పు గడ్డ, ఆగస్టు 20 ( మన మీ వార్త):**

బీరప్పగడ్డ డివిజన్‌ను అభివృద్ధిలో నియోజకవర్గంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. డివిజన్‌లోని రామాలయం ఎదురుగా ఉన్న గల్లీలో శంకరయ్య కిరాణా షాప్ నుంచి ముదిరాజ్, గౌడ్ శ్మశాన వాటిక వరకు సుమారు రూ.59 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎంఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. మొదట మంచినీటి పైప్‌లైన్, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తి చేసి, అనంతరం స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టామని, ఆ పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తున్నామని చెప్పారు. బీరప్పగడ్డ డివిజన్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలోకెల్లా నంబర్ వన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో అవసరమైన నిధులను సమకూర్చుకుని డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రస్థానానికి తీసుకువచ్చామని పేర్కొన్నారు. బీరప్పగడ్డ డివిజన్ ప్రజల తరపున, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తరపున ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరి నర్సింగ్ రావు, శ్రీనివాస్ యాదవ్, వంజరి బాలాజీ, తిరుపతి యాదవ్, వెంకట్ రెడ్డి, బంటి గౌడ్, శంకరయ్యతో పాటు పలువురు బస్తీవాసులు పాల్గొన్నారు.

## భవాని నగర్ లో ఎట్టకేలకు ప్రారంభమైన రూ. 40 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు పనులు

--- స్థానికులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్

**నాచారం, ఆగస్టు 20 ( మన మీ వార్త):**



భవాని నగర్‌లో సుమారు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. పలు కారణాలతో కొంతకాలంగా పనులు ఆలస్యమవగా, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తికావడంతో సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్ట్రీట్ నంబర్ 3లో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ స్థానిక కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. త్వరలోనే స్ట్రీట్ నంబర్ 4తో పాటు మిగిలిన వీధుల్లో కూడా సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని, అవసరమైన కనెక్టింగ్ రోడ్లను సైతం ఏర్పాటు చేయిస్తామని సాయిజెన్ శేఖర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, సురేందర్, కట్ట బుచ్చన్న గౌడ్, శేఖర్ రెడ్డి, సంతోష్, రవీందర్, సంపత్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా కమ్మరి మౌనిక



**ఆగస్టు 20 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల్ మానేపల్లి గ్రామానికి చెందిన కమ్మరి మౌనిక ను మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాళిదాసు మల్లేష్ గౌడ్ తెలపడం జరిగింది ఆయన మాట్లాడుతూ మెదక్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఎన్నుకోవడం జరిగింది అని ఆయన అన్నారు కమ్మరి మౌనిక మాట్లాడుతూ నామీద ఎంతో నమ్మకంతో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా నియమించినందుకు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాయిదాస్ మల్లేష్ గౌడ్ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారికి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు డాక్టర్ పట్లోళ్ల మల్లికా అశోక్ గారికి అందరికీ పేరుపేరునా నా మనసు మంజలి నేను పార్టీలో జాయిన్ అయిన నుంచి పార్టీ కోసం ఎంతో కష్టపడి ఈరోజు నాకు చాలా గర్వకారణంగా ఉండాలని కాసేపు వారిని పార్టీ నాయకుల్లో గుర్తింపు ఉంటుందని వెల్దుర్తి మండల్ బిజెపి కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలని అన్నారు

# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

- ఆధునిక భారత నిర్మాణానికి ఆయన ఆలోచనలు మార్గదర్శకం
- వనపర్తిలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు
- విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగస్టు 20 మీ వార్త**

వనపర్తి జిల్లా : దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా వనపర్తిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వనపర్తి రాజీవ్‌గాంధీ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించడంలో రాజీవ్‌గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సాంకేతిక విద్య, యువత అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ భారతానికి పునాదులుగా నిలిచాయని పేర్కొన్నారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యాన్ని పెంచిన ఘనత రాజీవ్‌గాంధీదేనని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబం, దేశ ప్రజాసేవకు ఇందిరాగాంధీ కుటుంబం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఆ కుటుంబం చేసిన సేవలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలన్న రాజీవ్‌గాంధీ దూరదృష్టి నేటి సాంకేతిక అభివృద్ధిలో కనిపిస్తోందన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటు నమోదు చేసుకోవాలి

- ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం ఎమ్మెల్యే
- యువతే దేశ భవిష్యత్తుకు దిక్సూచి
- యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఫారం-6 విడుదల
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగస్టు 20 మీ వార్త**

వనపర్తి జిల్లా : 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం వంటిదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, యువతతో కలిసి ఎమ్మెల్యే ఫారం-6ను విడుదల చేశారు. ఈ సందర్భంగా యువతకు ఓటు నమోదు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. యువతకు ఓటు హక్కు రాజీవ్‌గాంధీ దూరదృష్టి, ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ...రాజ్యాంగంలోని 61వ సవరణ ద్వారా ఓటు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన విషయాన్ని గుర్తుచేశారు. యువతకు దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం



కల్పించాలన్న ఆలోచనకు ఇది నిదర్శనమన్నారు. ఒక్క ఓటు చిన్నదిగా కనిపించినా.. దేశ, రాష్ట్ర, ప్రాంత భవిష్యత్తును ప్రభావితం చేసే శక్తి దానికి ఉందన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని అభివృద్ధి కోసం పనిచేసే నాయకత్వాన్ని ఎన్నుకోవడం ప్రతి ఓటరి బాధ్యత అని స్పష్టం చేశారు. తొలిసారి ఓటర్లపై ప్రత్యేక దృష్టి, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా తొలిసారి ఓటు హక్కు పొందుతున్న యువత ఫారం-6 ద్వారా నమోదు చేసుకుని ఎన్నికల సమయంలో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.
యువత దేశ భవిష్యత్తుకు దిక్సూచి లాంటిదని.. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో వారి



పాత్ర కీలకమని అన్నారు. రాజీవ్‌గాంధీ యువతపై ఉంచిన నమ్మకాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, విద్యాసంస్థల్లో అవగాహన, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థల్లో 18 ఏళ్లు నిండిన యువతను గుర్తించి ఫారం-6 ద్వారా ఓటు నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హత ఉన్న ఒక్కరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఎన్ఎస్‌యూఐ నాయకులు శ్రీకాంత్, దివాకర్, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే మెరుగైన విద్య అందుతుంది.

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.
- లక్ష్మణ్ చందా కేజీబీవి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**లక్ష్మణ్ చందా, ఆగస్టు 20(మీ వార్త న్యూస్)**

మండల కేంద్రం లోని కేజీ బి వి సందర్శించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులకు మంచి విద్య అందుతుందని, బుధవారం రాత్రి కలెక్టర్, లక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య, నేడు హాజరైన వారి వివరాలు, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, విద్య, సౌకర్యాలు, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ విద్యార్థులకు









అన్ని పూటలా మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అన్ని తరగతులకు సమయానికి సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన మెరుగైన విద్య అందుతుందని, విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఇంగ్లీషు కథలను చెప్పి, వాటికి సంబంధించి పరీక్ష నిర్వహించారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇచ్చారు.

ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని అవమానిస్తే చూస్తూ ఊరుకోం!

- జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాలి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

పరకాల అమరధామంలో ఆగస్టు 15న జరిగిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ పతాకానికి గౌరవ వందనం చేయకుండా పరకాల మున్సిపల్ కమిషనర్ వ్యవహరించిన తీరుపై బీజేపీ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ
బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల ఆర్ డి ఓ వినతిపత్రంలి సమర్పించడం జరిగింది.
జాతీయ జెండా మన దేశ గౌరవానికి ప్రతీక.



అధికారంలో ఉన్నవారైనా, సామాన్యులైనా జాతీయ పతాకాన్ని గౌరవించాల్సిందే.
జాతీయ పతాక గౌరవం విషయంలో రాజీ లేదు...
ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పీ. జయంతీలాల్, దేవునూరి మేఘనాథ్, రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ ఆశయాలు భావితరాలకు ఆదర్శం





- సాంకేతిక విప్లవానికి పునాదులు వేసిన మహానేత
- హింసకు తావులేకుండా చర్చలు, సంభాషణలతోనే సామరస్యం
- రాజీవ్‌గాంధీ విగ్రహానికి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఘన నివాళి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగష్టు 20 మీ వార్త

వనపర్తి జిల్లా : దేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా వనపర్తిలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీతో తనకున్న అనుబంధాన్ని, ఆయనతో కలిసి గడిపిన జ్ఞాపకాలను చిన్నారెడ్డి గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ...భారతదేశంలోని వైవిధ్యాన్ని హింసతో కాకుండా చర్చలు, సంభాషణల ద్వారా సామరస్యంగా ముందుకు తీసుకెళ్లాలన్న సందేశాన్ని భావితరాలకు అందించిన గొప్ప నాయకుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. సాంకేతిక విప్లవానికి పునాదులు వేసిన ఆయన.. దేశంలోనే అత్యంత పిన్న వయసులో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన నేతగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. క్లిష్ట సమయంలో ప్రధాని బాధ్యతలు, ప్రారంభంలో రాజకీయాలకు దూరంగా పైలట్‌గా జీవితాన్ని కొనసాగించిన రాజీవ్‌గాంధీ.. 1984లో ఇందిరాగాంధీ హత్య అనంతరం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో 40 ఏళ్ల వయసులో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని చిన్నారెడ్డి తెలిపారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 404 స్థానాల చారిత్రక మెజారిటీ లభించిందని గుర్తుచేశారు. 1984 కంప్యూటర్ విధానం, 1986 సాఫ్ట్‌వేర్ విధానాల ద్వారా దేశంలో సాంకేతిక రంగానికి కొత్త దిశ చూపించారని అన్నారు. సీ-డాట్, ఎంటీఎన్ఎల్ వంటి సంస్థల ఏర్పాటు, పీసీఓల విస్తరణతో సామాన్యులకు టెలికమ్యూనికేషన్ సేవలు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు.. విద్యకు ప్రాధాన్యం, 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ప్రజాస్వామ్యంలో నిర్ణయాత్మక భాగస్వామ్యం కల్పించారని చిన్నారెడ్డి అన్నారు. 1986 జాతీయ విద్యా విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాజీవ్‌గాంధీ ఆలోచనలు నేటి భారతదేశ అభివృద్ధిలోనూ కనిపిస్తున్నాయని అన్నారు. డిజిటల్ రంగంలో భారత్ సాధిస్తున్న ప్రగతికి ఆయన హయాంలో తీసుకున్న సాంకేతిక నిర్ణయాలు పునాదులుగా నిలిచాయని పేర్కొన్నారు. సద్భావనకు ప్రతీకగా రాజీవ్‌గాంధీ, దేశంలో మతసామరస్యం, శాంతి, జాతీయ సమైక్యత కోసం రాజీవ్‌గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని చిన్నారెడ్డి అన్నారు. ఆయన స్ఫూర్తితో సద్భావన, జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సమగ్రత, సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 1991లో హత్యకు గురైన రాజీవ్‌గాంధీకి కేంద్ర ప్రభుత్వం మరణానంతరం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని గుర్తుచేశారు. దేశ ప్రజాస్వామ్యం, సాంకేతిక అభివృద్ధి, యువత భాగస్వామ్యం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు కమార్‌మియా, అక్తర్, పట్టణ మైనార్టీ నాయకులు అనీష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్‌మియా, జిల్లా ఏఐపీసీ అధ్యక్షుడు నాగార్జున, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, గోపాల్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరి, మాజీ మండల అధ్యక్షుడు నారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు చరణ్‌రాజ్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సహదేవుడు, సుధాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, మన్యం యాదవ్, ద్వారపోగు విజయ్‌బాబు, గోవర్ధన్‌రెడ్డి, ఆసిఫ్, బాలచందర్, రఘు, ఇర్ఫాన్, శివ, కురుమయ్య, చెన్నయ్య, బషీర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు...

# గ్రామీణ సంస్కృతికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీకలు





- సంప్రదాయాలను భావితరాలకు అందించడం మన బాధ్యత
- పోచమ్మ దేవి విగ్రహం, బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం
- తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగష్టు 20 మీ వార్త

వనపర్తి జిల్లా పెద్దమందడి: గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీకలుగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వీరభద్రస్వామి ఆలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, శ్రీశ్రీశ్రీ పోచమ్మదేవి విగ్రహం, నాభిశిలలు (బొడ్రాయి) ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పెద్దలు చిన్నారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోచమ్మదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో చిన్నారెడ్డిని ఘనంగా సన్మానించారు. సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. తరతరాలుగా వస్తున్న గ్రామీణ ఆచారాలు, సంప్రదాయాలను పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పోచమ్మదేవి అమ్మవారి కృపతో బలిజపల్లి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమృద్ధి వెల్లివిరియాలని.. ప్రతి కుటుంబంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. నిర్వాహకులకు అభినందనలు, గ్రామ అభివృద్ధితో పాటు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని చిన్నారెడ్డి అన్నారు. ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టు నాగేష్, గ్రామ పెద్దలు కొండారెడ్డి, సుభాష్‌గౌడ్, రాజు, వెంకటేష్, రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాల్‌చందర్, రఘు, నందిమల్ల రాము, నాగార్జున, చరణ్‌రాజ్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# రామంతాపూర్ లో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జన్మదిన వేడుకలు

----ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి

---పూలమాల వేసి నివాళులర్పించిన హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి

రామంతాపూర్, ఆగస్టు 20 ( మన మీ వార్త):







భారత మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పక్కన గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి సేవలను కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో అతి పిన్న వయస్సులో ప్రధానిగా ఎన్నికై ఐటీ, సమాచార రంగాల్లో ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప నేత రాజీవ్ గాంధీ గారని కొనియాడారు. దేశంలో ఐటీ విప్లవానికి నాంది పలికి, 21 ఏళ్లుగా ఉన్న ఓటు హక్కు వయస్సును 18 ఏళ్లకు తగ్గించి, యువతకు రాజకీయాలను చేరువ చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ గారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం, దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ నుంచి ఉప్పల్ మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి , డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, హబ్సీగూడ మాజీ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, సీనియర్ నాయకులు మురళీ కృష్ణ ముదిరాజ్, కిషన్ నాయక్, రాజు నాయక్, మాలు నాయక్, గంగా యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, లక్ష్మీ నారాయణ, రామా రావు, సాయి కుమార్, సాయి కిరణ్, కొలిపాక శివ, అనిల్ మామిడాల, మహమూద్, ఖలీం, రామంతాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ సందీప్ పటేల్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ప్రెసిడెంట్ నామ్ రాజిరెడ్డి, బీరప్ప గడ్డ డివిజన్ ప్రెసిడెంట్ ఆగం రెడ్డి, ఉప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ ఈగ ఆంజనేయులు, సీనియర్ నాయకులు జలీల్ పాషా, వల్లపు శ్రీకాంత్ యాదవ్, మహమ్మద్ రఫీక్, తౌఫిక్, బాలయ్య బాబు, అరుణ్ పటేల్, బజారు జగన్నాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, కరిపే శంకర్, కరిపే పవన్, అశోక్, సంపత్, అమరేశ్వరీ, అంబికా గౌడ్, సంధ్యా రాణి, అరుణ్ సాయి, లూకాస్ తో పాటు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉప్పల్ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్

ఉప్పల్, ఆగస్టు 20 ( మన మీ వార్త):



ఉప్పల్ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా గురువారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, బోనాల పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. బోనాల సందర్భంగా ఉప్పల్ శ్రీ శ్రీ మహంకాళి దేవస్థానంలో భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజు, బీజేపీ సీనియర్ నాయకులు రావుల బాలకృష్ణ గౌడ్, హబ్సిగూడ నాయకులు కక్కిరేణి చేతన హరీష్, పుప్పాల వెంకటేశ్వర్లు, మహంకాళి ఉదయభాను, శ్రీరామ్, జ్యోతి, విజేత, సదాయి, రావుల అఖిలేష్ గౌడ్, అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ఉప్పల్ ప్రాంతం సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రకృతి అంతరిస్తే మానవాళికి ప్రమాదమే..: పీసీసీ చీఫ్?

మన మీ వార్త న్యూస్, ఆగష్టు 20, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



ప్రకృతి అంతరిస్తే మానవాళికి ప్రమాదమని పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని మల్లారంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మొక్కలు నాటారు.

**పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి**

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని పీసీసీ చీఫ్? అన్నారు. అడవులు రోజురోజుకూ అంతరించిపోతున్నాయని.. వాటిని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చెట్ల పెంపకపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మొక్కలు నాటడంలో ప్రజల్లో సైతం చైతన్యం రావాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు.

## సన్న రకాల వరి రైతులు నమోదు చేసుకోవాలి

కాసిపేట, ఆగస్టు 20: (మన మీ వార్త మండల ప్రతినిధి)

సన్న రకాల వరి సాగు చేసే రైతులు ప్రభుత్వం అందించే క్వింటాల్‌కు రూ.500 బోనస్ పొందేందుకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. సెప్టెంబరు 10వ తేదీలోగా సంబంధిత విత్తన డీలర్ వద్ద ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపింది. ప్రభుత్వం గుర్తించిన సన్న రకాలలో తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048), సాంబ మషూరి (బీపీటీ 5204), కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 ఉన్నాయి. ఈ రకాల విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, విత్తన కొనుగోలు రసీదుతో సంబంధిత విత్తన డీలర్‌ను సంప్రదించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. సొంత విత్తనాలు, ఇతర రైతుల నుంచి పొందిన విత్తనాలు, పరిశోధనా కేంద్రాలు లేదా అనుమతించబడిన ఇతర వనరుల నుంచి విత్తనాలు పొందిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రైతు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి నమోదు చేయించుకోవాలి. నమోదుకు చివరి తేదీ సెప్టెంబరు 10. గడువు ముగిసేలోగా రైతులందరూ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరింది.

## లంబాడితండాలో నాలుగు సీసీ కెమెరాల ఏర్పాటు

కాసిపేట, ఆగస్టు 20: (మన మీ వార్త మండల ప్రతినిధి)



ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని దేవాపూర్ ఎస్ఐ గంగారం అన్నారు. కాసిపేట మండలం లంబాడితండా-డిలో 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన అజ్మీర తిరుపతి నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అజ్మీర తిరుపతిని ఎస్ఐ గంగారం ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. అజ్మీర తిరుపతిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది గ్రామస్థులు 'నేను సైతం' కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందని పేర్కొన్నారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం అందిస్తే నేరాలను మరింత సమర్థంగా అరికట్టవచ్చని ఎస్ఐ గంగారం అన్నారు.

## స్పోర్ట్స్ కౌన్సిల్, ఓఎంసీ సర్కిల్, తెలంగాణ ట్రాన్స్‌కో డిస్కం,

మన మీ వార్త ఆగష్టు 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్ ఆధ్వర్యంలో బల్దియా ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు), ఫుట్‌బాల్ (పురుషులు) టోర్నమెంట్ 2026--27 ముగింపు కార్యక్రమానికి బుధవారం కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు.

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

మన మీ వార్త ఆగస్ట్20, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య గారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ గారు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

## నా కూతురు కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు పూర్తిగా తన స్వంత అభిప్రాయాలకు సంబంధించినవి

మన మీ వార్త ఆగస్టు20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.




దీనికి నన్ను బాధ్యురాలిని చేయడం తగదు, కుటుంబ బంధం కారణంగా ఒకరి అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలని అనడం విరుద్ధం, కాబట్టి వీటిని పరిగణలోకి తీసుకొని, నా ప్రమేయం లేదని గుర్తించి, నాకు జారీ చేసిన నోటీసులు ఉపసంహరించుకోవాలి, క్రమశిక్షణ కమిటీ జారీ చేసిన నోటీసులకు వివరణ ఇస్తూ లేఖ రాసిన మంత్రి కొండా సురేఖ

## వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ నూతన అధ్యక్షుడిగా లింగేశ్వర్ ఎన్నిక



మన మీ వార్త ఆగస్టు 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ ప్రెసిడెంట్ ఎన్నికలలో భాగంగా నూతనంగా ఘన విజయం సాధించిన కొమురవెల్లి లింగేశ్వర్ ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లింగేశ్వర్ మాట్లాడుతూ.. మ్యానిఫెస్టోలో ఉన్న విధంగా అన్ని పనులకు అంతఃకరణ శుద్ధితో చేస్తానని తన గెలుపుకై సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మారంలో యువతి అదృశ్యం కేసు నమోదు



ఆగస్టు 20 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

మండలంలోని ధర్మారం గ్రామానికి యువతిమార్కంటి దివ్య, వయస్సు 19 అదృష్టమైనట్లు వెల్దుర్తి ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన మరికంటి సాయిలు కూతురు బుధవారంరాత్రిసమయంలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించింది. రాత్రి సుమారు 12గంటలకు కుటుంబ సభ్యులు చూడగా దివ్య ఇంట్లో కనిపించలేదని తెలిపారు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసంవెతికినప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదని ఎస్ఐ అన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

## చల్లా పరామర్శ..



పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల మండలం అలియాబాద్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు,సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ గారి పెద్దమ్మ కటకం రుద్రమదేవి ఇటీవలే మృతిచెందగా నేడు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ

- జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ
- మండల అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
- ప్రదేశం:రేగొండ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిర్వహణ

పరకాల ప్రతినిధి మన మీ వార్త



రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నం రవి
ముఖ్య అతిథులు: డి సి బి జిల్లా డైరెక్టర్ , చెల్పూర్ సింగిల్ విండో చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, హాజరైనవారు: మండల మరియు జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మరియు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను, ఐటీ మరియు సాంకేతిక రంగాలలో తెచ్చిన విప్లవాత్మక మార్పులను వారు గుర్తుచేసుకున్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు --- ఎస్ ఎఫ్ ఐ

నిర్మల్ జిల్లా, ఆగష్టు 20(మీ వార్త న్యూస్)

డిప్లమా కోర్సులను ఐటి ఐ --ఏటీసీ లతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి --- జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలి

ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్ని కళాశాల మందు ధర్నా నిర్వహించడం జరిగింది.

నిర్మల్: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ ) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (వై ఐ ఎస్ యూ) పేరుతో తీసుకువస్తున్న విధానాల ద్వారా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను ఐటి ఐ --ఏటీసీ లతో అనుసంధానం చేయడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయమని అన్నారు.

పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని, దాని ప్రమాణాలను మరింత పెంచాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా డిప్లమా కోర్సులను ఇతర శిక్షణా కోర్సులతో అనుసంధానం చేయడం సరికాదని వారు అన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ పేరుతో సాంకేతిక విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చి ఎస్ బి టీ ఈ టీ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రభుత్వం నిలిపివేయాలని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి -2020) ద్వారా విద్యను కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని ఎస్ ఎఫ్ ఐ నాయకులు స్పష్టం చేశారు.



పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్య, ఇంజనీరింగ్ విద్య మరియు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జీవో నం. 97ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను మరింత బలోపేతం చేయాలని, కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, అధ్యాపకుల ఖాళీల భర్తీ మరియు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కోరారు.

పాలిటెక్నిక్ కోర్సులను ఇంజనీరింగ్ విద్యకు అనుసంధానిస్తూ మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం, స్కిల్ యూనివర్సిటీ పేరుతో డిప్లమా విద్యను డీగ్రేడ్ చేసే విధానాలను తీసుకురావడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ ఎఫ్ ఐ నిర్మల్ జిల్లా కమిటీ పేర్కొంది.

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా, పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు విద్యా నిపుణులతో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, పాలిటెక్నిక్ విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని ఎస్ ఎఫ్ ఐ నిర్మల్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయం అవసరం

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత
- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్నతో కలిసి ట్రాఫిక్ సమస్యలపై సీపీ శ్వేత సమీక్ష

మన మీ వార్త ఆగస్టు 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.






వరంగల్ ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సమావేశం నిర్వహించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, ఎన్‌హెచ్ఏఐ పీడీ భరద్వాజ్‌తో పాటు ఆర్అండ్‌బీ, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో నగరంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలను ట్రాఫిక్ పోలీసులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ సిగ్నళ్ల పనితీరు, వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో కొత్తగా సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సిన జంక్షన్లు, రోడ్లపై ఆక్రమణలు, తొలగించాల్సిన టెలిఫోన్, విద్యుత్ స్తంభాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్డు మరమ్మతులు, యూ-టర్న్ ప్రాంతాల్లో సోలార్ బ్లింకర్లు, ఆటో స్టాండ్లకు అనువైన ప్రాంతాల గుర్తింపు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ట్రైసిటీ పరిధిలో రాత్రి సమయాల్లో తగినంత వెలుతురు లేని 159 ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వీధి దీపాల ఏర్పాటుకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రమాదకర ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, రోడ్డు మలుపులు, అనధికార పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు సంభవించే అవకాశమున్న ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ అధికారులు సూచించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా సమన్వయంతో పనిచేస్తే ట్రాఫిక్ సమస్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు.

ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన చోట్ల రోడ్ల అభివృద్ధి, సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగుదల, పార్కింగ్ సౌకర్యాలు, ఆక్రమణల తొలగింపు, రోడ్డు భద్రతా చర్యలను సమన్వయంతో అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.

సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, హనుమకొండ ఏసీపీ నర్సింహారావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ విభాగం అధికారులు, ట్రైసిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఐటీ కోర్, టి.టి.ఐ. ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి:

- బల్దియా కమిషనర్ టి.వెంకన్న
- క్రీడా స్ఫూర్తితో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి....
- విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన కమిషనర్.....

మన మీ వార్త ఆగస్టు 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి

క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణ పెంచుతాయని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అన్నారు. స్పోర్ట్స్ కౌన్సిల్, ఓఎంసీ సర్కిల్, తెలంగాణ ట్రాన్స్‌కో డిస్కం, వరంగల్ ఆధ్వర్యంలో బల్దియా ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు), ఫుట్‌బాల్ (పురుషులు) టోర్నమెంట్ 2026--27 ముగింపు కార్యక్రమానికి గురువారం కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, ట్రోఫీలను ప్రధానం చేశారు

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహదపడతాయని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, క్రమశిక్షణ వంటి ఉత్తమ లక్షణాలు అలవడతాయని అన్నారు. గెలుపు కంటే క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొనడం ముఖ్యమని, గెలుపోటములను సమానంగా స్వీకరించి మరింత పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. ప్రజలకు అత్యవసర వేళలో 24/7 సేవలు అందించడానికి బల్దియా,ట్రాన్స్కో విభాగాలు ముందజలో ఉంటాయని, సిబ్బందికి ఇలాంటి క్రీడలు ఎంతో ఉపయుక్తమని, ఒక క్యాలెండర్ ఇయర్ లో పగడ్బందిగా పోటీలను నిర్వహించడం ప్రశంసనీయం అని, ఇట్టి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను, పాల్గొన్న క్రీడాకారులను ఈ సందర్భం గా కమిషనర్ అభినందించారు.

ఈ సందర్భం గా వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరిగింది.




ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ మురళి సాగర్, ఎన్ పి డి సి ఎల్ జీఎం హేమంత్ కుమార్, ఎస్ ఈ లు రవీంద్ర, శ్రీనివాసులు,టి వి రావు,ఎస్ఏఓ దేవేందర్ రెడ్డి, విద్యుత్ సౌధ స్పోర్ట్స్ అధికారి జగన్నాథ్,స్పోర్ట్స్ జనరల్ సెక్రెటరీ వరంగల్ రాజారెడ్డి, ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు, స్పోర్ట్స్ నిర్వహణ సభ్యులు శ్యామ్, నరేష్, వెంకటేష్, సృజన, ట్రాన్స్కో అధికారులు, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు, క్రీడాకారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించిన జనసేన తెర్నేకల్ వెంకప్ప

**దేవనకొండ :** ఆలూరు నియోజకవర్గంలోని పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వసతులు, బియ్యం నాణ్యతను జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తెర్నేకల్ వెంకప్ప పరిశీలించారు.గత వారం తెర్నేకల్ జెడ్పీ హైస్కూల్ ను, నిన్న దేవనకొండ జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇటీవల సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత గతంతో పోలిస్తే ఆశించిన స్థాయిలో లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇది ఒక్క తెర్నేకల్ పాఠశాలకు మాత్రమే పరిమితమైన సమస్య కాదని, ఇతర పాఠశాలల్లో కూడా బియ్యం సరఫరా నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.బియ్యం గోదాం నుంచి పాఠశాలలకు చేరే వరకు సరఫరా వ్యవస్థలోని ప్రతి దశలో నాణ్యతను అధికారులు తనిఖీ చేసి, సమస్యకు మూల కారణాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.విద్యార్థుల ఆరోగ్యం, వారికి అందుతున్న ఆహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని తెర్నేకల్ వెంకప్ప స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అరవింద్, నందు, చంటి,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.84లక్షలు ఇస్తేనే విడుదల..

# రియాద్ జైలులో బోధన్ యువకుడి నరకయాతన

మన మీ వార్త న్యూస్, ఆగస్టు 20, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

పొట్ట కూటి కోసం సౌదీ అరేబియాకు వలస వెళ్లిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదం కేసులో రెండేళ్లుగా రియాద్? జైలులో ఉన్నాడు. భర్తను ఎలాగైనా జైలు నుంచి బయటకు తీసుకుని రావాలని దివ్యాంగురాలైన భార్య చంటి బిడ్డను వెంటబెట్టుకుని గడపగడపకు తిరుగుతోంది. మరోవైపు వృద్ధ తల్లిదండ్రులు సైతం తమ కొడుకు ఎప్పుడు వస్తాడా అంటూ వేయకళ్లతో ఎదురుచూస్తున్నారు.

**సాలూర మండలం..**

బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండలం కుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రామయ్య, రాజమణి కుమారుడు శ్రావణ్ కుమార్ (22)కు చింతల్ పేట్ కు చెందిన దివ్యాంగురాలు మమతతో వివాహమైంది. అనంతరం కుటుంబ పోషణ నిమిత్తం సౌదీ అరేబియాలోని రియాద్ కు వెళ్లాడు. అక్కడ ఓ ప్రైవేట్? మెడికల్ రీసెర్చ్ కంపెనీలో అంబులెన్స్ డ్రైవర్ గా ఉద్యోగంలో చేరాడు.

**2024లో ప్రమాదం..**

అయితే 2024 మే 6న శ్రావణ్ నడుపుతున్న అంబులెన్స్? రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో స్థానికులైన భార్యాభర్తలు మృతి చెందారు. వారి ఇద్దరు పిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో అక్కడి పోలీసులు శ్రావణ్?ను అరెస్ట్? చేసి జైలుకు తరలించారు. ఈ కేసులో సౌదీ అరేబియా కోర్టు శ్రావణ్‌ను సాక్ష్యాధారాలతో నేరస్తుడిగా నిర్ధారించింది. బాధిత కుటుంబానికి 3.30 లక్షల సౌదీ రియాద్ లను 'బ్లడ్? మనీ'గా ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఇది భారత కరెన్సీలో రూ.84లక్షలు. అంత మొత్తం చెల్లిస్తేనే శ్రావణ్ అక్కడి జైలు నుంచి విడుదలయ్యే అవకాశలున్నాయి. ఆర్థిక స్తోమత లేక దిక్కుతోచని స్థితిలో.. అయితే అంత ఆర్థిక స్తోమత లేని శ్రావణ్? కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.



**కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న శ్రావణ్? జైలులో ఉండడం..**

వృద్ధ తల్లిదండ్రులను కూలీకి వెళ్లేలా చేసింది. మరోవైపు దివ్యాంగురాలైన భార్య మమత చంటిబిడ్డతో తన భర్తను విడిపించాలని ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్? తో పాటు నిజామాబాద్, జగిత్యాల జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఆమె వినతిపత్రాలు అందజేసింది. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ప్రవాసీ ప్రజావాణిలోనూ తన భర్త పరిస్థితిని వివరించింది.

**ప్రజాప్రతినిధులు, మానవతావాదులు స్పందించాలి..**

ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ.. తమ కుటుంబానికి రూ.84లక్షలు కట్టే స్తోమత లేదని కన్నీళ్ల పర్యంతమైంది. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, మానవతావాదులు స్పందించి తన భర్తను స్వదేశానికి తీసుకురావాలని వేడుకుంటోంది. రెక్కల కష్టంపై బతికే నిరుపేద కుటుంబం తమదని.. ఇంత భారీ మొత్తాన్ని ఎక్కడినుంచి తేవాలో తెలియట్లేదని వాపోయింది.

# కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే వ్యాఖ్యలు మానుకోవాలి..

- కష్టకాలంలో వరంగల్ తూర్పు లో పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు న్యాయం జరగాలి..
- సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదు..
- పార్టీ అంతర్గత విషయాలను బహిరంగ వేదికలపై చర్చించడం సరికాదు: డీసీసీ అధ్యక్షుడు అయూబ్

మన మీ వార్త ఆగస్టు20వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

:కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తల కృషిని విస్మరించకుండా వారికి తగిన గుర్తింపు, రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజ్యం, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామి రెడ్డి తదితరులతో కలిసి అయూబ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ జెండాను వీడకుండా పార్టీ కోసం నిలిచిన కార్యకర్తల త్యాగాలను గుర్తించాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందన్నారు.

"పార్టీ కోసం కష్టపడిన నిజమైన కార్యకర్తలకు ఎంత రాజకీయ ప్రాధాన్యత దక్కుతోంది? కష్టకాలంలో కాంగ్రెస్‌కు అండగా నిలిచిన వారికా.. లేక 'అచ్చ కాంగ్రెస్--పచ్చ కాంగ్రెస్' అంటూ కొత్తగా వర్గీకరణలు చేసుకునే వారికా?" అని అయూబ్ ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిపై బహిరంగ వేదికలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని అయూబ్ తీవ్రంగా ఖండించారు.



ముఖ్యమంత్రిని అవమానించే విధంగా వ్యాఖ్యలు జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పదవుల్లో ఉన్న నాయకులు అదే వేదికపై కొనసాగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

"రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ముఖ్యమంత్రి పదవి గౌరవాన్ని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను కాపాడుకోవడం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యత" అని అయూబ్ స్పష్టం చేశారు.

"మేము ఐదుగురిని గెలిపించాం" అంటూ రాజకీయ విజయాలను వ్యక్తిగతంగా చెప్పుకోవడం సరికాదని అయూబ్ అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి పరకాల నియోజకవర్గంలో పోటీ చేసిన వారు 2023లో కూడా అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఉంటే రాజకీయ పరిస్థితులు ఎలా ఉండేవో అందరికీ తెలుసన్నారు. ఎన్నికల్లో వ్యక్తుల కంటే పార్టీ బలం, కార్యకర్తల కృషి, కాంగ్రెస్ నాయకత్వం ముఖ్యమని అన్న కాంగ్రెస్ పార్టీ తన నాయకులకు రాజకీయ అవకాశాలు కల్పించలేదనే విమర్శల్లో వాస్తవం లేదని అయూబ్ అన్నారు. కొండా సురేఖ గారికి పలుమార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా అవకాశం కల్పించడంతో పాటు, కొండా మురళి గారికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.

"కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి అవకాశాలు కల్పించే సంప్రదాయం ఉంది. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తగిన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుంది. టికెట్ ఆశించడం, రాజకీయ పదవులు కోరుకోవడం, పార్టీపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం ప్రతి కార్యకర్తకు, నాయకుడికి హక్కేనని అయూబ్ అన్నారు. అయితే పార్టీ అంతర్గత అంశాలను బహిరంగ వేదికలపై చర్చిస్తూ పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం మాత్రం సరైన పద్ధతి కాదన్నారు.

వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీని బలహీనపరిచేలా మాట్లాడటం వల్ల నష్టం చివరికి కాంగ్రెస్ పార్టీకి, పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకే జరుగుతుందని హెచ్చరించారు.

పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో అంతర్గత విభేదాలను బహిరంగం చేయడం కాకుండా, సమస్యలను పార్టీ వేదికలపై పరిష్కరించుకోవాలని అయూబ్ సూచించారు.

పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ, కష్టకాలంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండాను మోసిన కార్యకర్తలకు అండగా నిలిచేలా అధిష్ఠానం తగిన నిర్ణయాలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ కోరారు.....

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## దొమ్మటి సాంబయ్య పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

పరకాల ప్రతినిధి మన ఈ వార్త



టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లో దొమ్మాటి సాంబయ్య గారిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఎస్ఐ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, నాయకులు అల్లం రఘు నారాయణ, బొచ్చు భాస్కర్, పాడి వివేక్ రెడ్డి, బొజ్జం సాయి కుమార్ తదితరులు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

పరకాల ప్రతినిధి మన మీ వార్త



హసంకొండ జిల్లా నడిగూడెం మండలం లో మాజీ ప్రధానమంత్రి, భారతదేశ యువ నాయకుడు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాం. ఆగస్టు 20న రాజీవ్ గాంధీ జయంతిని సద్భావనా దివస్‌గా కూడా నిర్వహిస్తారు. రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు తీసుకెళ్లాలని కలలు కన్న నాయకుడు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడం, దేశంలో సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడం, జాతీయ సమైక్యత మరియు సామరస్యాన్ని బలోపేతం చేయడం కోసం ఆయన కృషి చేశారు.

ఈ రోజు ఆయనను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలైన శాంతి, సద్భావన, ఐక్యత, అభివృద్ధి కోసం మనమందరం కృషి చేయాలి.

రాజీవ్ గాంధీ ఆలోచనలు నేటి యువతకు కూడా స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా యువత దేశ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలి.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు మరియు ప్రజలందరికీ నా విజ్ఞప్తి---రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఐక్యంగా పనిచేద్దాం.

రాజీవ్ గాంధీ గారికి ఘన నివాళులు. అర్పించారుద

## 500 మంది గిరిజన రైతులకు ఉచిత విత్తన ప్యాకెట్లు

కాసిపేట, ఆగస్టు 20:(మన మీ వార్త మండల ప్రతినిధి)



బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో 500 మంది గిరిజన రైతులకు ఉచితంగా కూరగాయలు, ఆకుకూరల విత్తనాలను అందించడం అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య ఐఏఎస్ అన్నారు. బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ ఎంబడి కిషన్ గురువారం అదనపు కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, రైతుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ, సుస్థిర వ్యవసాయ కేంద్రం సంయుక్తంగా రూపొందించిన 'సహజ్ బీజ్--మన ఇంటి పంట' విత్తన ప్యాకెట్లను ఆయన పరిశీలించారు. ఒక్కో ప్యాకెట్‌లో 17 రకాల కూరగాయలు, ఆకుకూరల విత్తనాలను ఉంచి 500 మంది గిరిజన రైతులకు ఉచితంగా అందిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు.ప్రతి ఇంటిలో పోషకాహార భద్రతను పెంపొందించడంతో పాటు ఇంటి వద్దే కూరగాయలు సాగు చేసుకునేలా ప్రోత్సహించే ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అభినందించారు. రైతులు, మహిళలు అందుబాటులో ఉన్న స్థలాన్ని వినియోగించుకుని పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలను సాగు చేసుకోవాలని సూచించారు.

# విద్యా వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కాసిపేట, ఆగస్టు 20:(మన మీ వార్త మండల ప్రతినిధి)







విద్యా వ్యవస్థను బలోపేతం చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం కాసిపేట మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులు, విద్యా సంస్థలను పరిశీలించారు.

కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విద్యార్థుల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని తెలిపారు.

**పల్లంగూడలో అభివృద్ధి పనుల పరిశీలన**

పల్లంగూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, నూతనంగా నిర్మిస్తున్న వీఓ భవనాల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డంప్ కంపోస్ట్ పిట్‌ను పరిశీలించి వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో తాళ్లపల్లి మౌనిక యూనిట్‌లో చేపడుతున్న శాశ్వత కూరగాయల పందిరి సాగును పరిశీలించారు. యూనిట్ నిర్మాణానికి రూ.2.50 లక్షల వ్యయం కాగా, ఉద్యానవన శాఖ ద్వారా రూ.లక్ష రాయితీ అందుతున్నట్లు తెలిపారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను వినియోగించుకుని అదనపు ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.



**వైద్య సేవలు మెరుగుపరచాలి**

గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పల్లె దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, బోధన విధానంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

**గిరిజన బాలుర పాఠశాల పరిశీలన**



రేకులగూడలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అదనపు గదులు, వంటశాల నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలని, వారికి మెరుగైన వసతులతో పాటు నాణ్యమైన విద్య అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సత్తర్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలీసులకు ఫైరింగ్ వెపన్స్ పై పూర్తి అవగాహన ఉండాలి..: సీపీ సాయి చైతన్య

మన మీ వార్త న్యూస్, ఆగష్టు 20, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



పోలీసులకు ఫైరింగ్ వెపన్స్ పై పూర్తి అవగాహన ఉండాలని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. జానకంపేట్? ఫైరింగ్ కేంద్రంలో పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్‌ను ఆయన గురువారం పరిశీలించారు.

**సురక్షితంగా సమర్థవంతంగా వినియోగించాలి..**

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసులు ఆయుధాలను సురక్షితంగా, సమర్థవంతంగా వినియోగించే విధంగా ప్రాక్టికల్ శిక్షణ పొందాలని సూచించారు. సిబ్బంది నిర్ణీత లక్ష్యాలపై ఫైరింగ్ నిర్వహిస్తూ లక్ష్యసాధన, ఖచ్చితత్వం, ఏకాగ్రత, ఆయుధాల వినియోగ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు, నేరస్తులపై చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి సందర్భాల్లో పోలీసులు తక్షణమే స్పందించాల్సి ఉంటుందని, అందుకు నిరంతర ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో అవసరమన్నారు. అదేవిధంగా ఆయుధాలను వినియోగించే సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్.శుభం ప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, టాస్క్ ఫోర్స్, సీటీసీ, ట్రాఫిక్, ఏఆర్, హోంగార్డ్స్, ఐటీ ఏసీపీలు, సీఐలు, ఎస్?హెచ్?వోలు, పీఎస్?వోలు తదితరులు పాల్గొన్నారు.ం

## తహసీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ

**మంచిర్యాలరూరల్**



మంచిర్యాల నియోజక వర్గంలోని హాజీపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని అదన పు కలెక్టర్(రెవిన్యూ)వి. రాములు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా,భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించాలని పేర్కొన్నారు.ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ,తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూసంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత తొందరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అతీష్,ఆర్ఐలు ప్రభు, మంగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నేతలకు బుద్ధి రావాలి

**బీసీల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడాలి**

**బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ పేరం అలేఖ్య**

**మంచిర్యాల :** తెలంగాణలో బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సాగుతున్న పోరాటాన్ని కొందరు బీసీ నేతలు తమ కుటుంబ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ పేరం అలేఖ్య విమర్శించారు. బీసీల సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత, కుటుంబ వివాదాలను బీసీలపై దాడిగా చిత్రీకరిస్తూ సెంటిమెంట్‌తో చెలగాటం ఆడటం సరైంది కాదన్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం వంటి అంశాలపై సామాన్య బీసీ బిడ్డలు ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. పదవులు అనుభవించిన కొందరు బీసీ నేతలు మాత్రం అసలు సమస్యలను పక్కనపెట్టి కుటుంబ వివాదాలను బీసీ సమస్యలుగా చిత్రీకరించడం ద్వారా సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అలేఖ్య ఆరోపించారు. "ఇది బీసీ వాదం కాదు.. అవకాశవాదం" అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. బీసీల ఓట్లతో గెలిచి అధికారాన్ని, పదవులను అనుభవించిన వారు బీసీ హాస్టళ్ల అభివృద్ధి, బీసీ కార్పొరేషన్ల బలోపేతం, బీసీ విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాల కోసం ఎంత మేరకు కృషి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పేరు రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకోవడం మానుకోవాలని సూచించారు. బీసీ వాదం అంటే ఒక కుటుంబానికి రక్షణ కవచం కాదని, రాష్ట్రంలోని వందలాది బీసీ కులాల ఆత్మగౌరవం, హక్కులు, భవిష్యత్తు కోసం నిలబడటమే నిజమైన బీసీ వాదమని ఆమె అన్నారు. కులగణన, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై బీసీ సమాజం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇకనైనా బీసీ నేతలు వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి బీసీల సమస్యలపై దృష్టి సారించాలని, బీసీల బాధను రాజకీయాలకు అమ్ముకోవడం మానుకుని వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిజాయితీగా పోరాడాలని పేరం అలేఖ్య కోరారు.

# చిట్యాలలో రిపోర్టర్‌పై దాడి.. నలుగురు అరెస్ట్

మన మీ వార్త ఆగస్టు20
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

రిపోర్టర్‌పై ఇంట్లోకి చొరబడి దాడి చేసి, ఇంట్లోని సామగ్రిని ధ్వంసం చేసిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కైలాపూర్ గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్‌రావు తెలిపారు. దాడికి ఉపయోగించిన స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అరెస్టు చేసిన నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి పరకాల జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

**భూవివాదమే కారణం?**

చింతకుంటరామయ్యపల్లి గ్రామానికి చెందిన బొజ్జం వేణుకు, అబ్బెంగుల రాజయ్యకు మధ్య నవాబుపేట శివారులోని భూమికి సంబంధించి వివాదం కొనసాగుతోంది. ఈ వివాదంపై ఆర్‌బీ న్యూస్ రిపోర్టర్ చిరు అలియాస్ రవీందర్ కథనాలు ప్రసారం చేయడంతో పాటు సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం చేస్తున్నారన్న కక్షతో వేణు దాడికి పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు.

**ఇంట్లోకి చొరబడి దాడి**

ఆగస్టు 17న భూపాలపల్లిలోని మెడికల్ కళాశాల సమీపంలో జరిగిన వెంచర్ ప్రారంభోత్సవం అనంతరం వేణు తన స్నేహితులతో కలిసి సమావేశమై రవీందర్‌పై దాడికి పథకం వేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని డీఎస్పీ తెలిపారు. అనంతరం వేణు తన మేనమామ మెంగని నటరాజ్‌తో పాటు మరో ఇద్దరు కార్లలో మొత్తం ఎనిమిది మంది చిట్యాలలోని రవీందర్ ఇంటికి వెళ్లినట్లు పేర్కొన్నారు. రవీందర్ తలుపు తీయగానే ఇంట్లోకి చొరబడి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. గొంతు నులిమి, తలను గోడకు కొట్టడంతో రవీందర్ స్పృహ కోల్పోయినట్లు పేర్కొన్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆయన భార్యను బెదిరించి, ఇంట్లోని టీవీ, ఫ్రిజ్, గ్యాస్ స్టవ్‌ను ధ్వంసం చేసి నిందితులు పరారైనట్లు తెలిపారు.




అరెస్టయిన నిందితులు
బొజ్జం వేణు (24), చింతకుంటరామయ్యపల్లి --- ప్రధాన నిందితుడ
మెంగని నటరాజ్ (37), చింతకుంటరామయ్యపల్ల
మొక్కిరాల ప్రణయ్ (29), రియల్ ఎస్టేట్ వ్యాపారి, కొత్తగట్టు, శంకరపట్నం మండలంగోలి అఖిల్ (30), కాంట్రాక్టర్, ఎల్కతుర్తి

కారు స్వాధీనం దాడికి ఉపయోగించిన తెలుపు రంగు మారుతి స్విఫ్ట్ కారు టీజీ-16-ఖీఎ-9089ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాడి అనంతరం వివిధ ప్రాంతాల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్, సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

**మరో ఐదుగురి కోసం గాలింపు**

ఈ కేసులో పరారీలో ఉన్న మధువంశి, మహేష్, రాజేష్, ప్రశాంత్, ఆరిఫ్‌ల కోసం దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భౌతిక దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో చిట్యాల సీఐ డి. మల్లేష్, ఎస్సై పోచంపల్లి సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

- సమస్యలు లేని జిల్లాగా జిల్లా యంత్రాంగం కృషి
- అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మన మీ వార్త ఆగస్టు20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలు, ఆర్ఓఆర్, అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి వారికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను ఆయా వర్గాల ఆవాసాలు, సంక్షేమం, అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని, నిధులను పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, కుసుమ నీలాదేవిలతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సీపీ శ్వేత, డీసీపీ అంకిత్ కుమార్, ఐటీడీఏ పీవో లెనిన్ వాత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై.వి.గణేష్ తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలు, ఆర్ఓఆర్, ఉద్యోగుల పదోన్నతులు, రోస్టర్ రిజర్వేషన్లు, ఉప ప్రణాళిక నిధుల వినియోగం, సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన "సమీకరించు.. బోధించు.." అనే సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎస్సీ, ఎస్టీలకు తమ హక్కులపై అవగాహన కల్పించాలని అన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ప్రజల సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

**అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి**

ఎస్సీ, ఎస్టీలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసుల్లో పోలీసులు, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతిని సమీక్షించారు. కేసుల దర్యాప్తు, బాధితులకు న్యాయం, పరిహారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు. పెండింగ్ కేసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

**ప్రమోషన్లలో రోస్టర్ రిజర్వేషన్ తప్పనిసరి**

ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు నియమకాలు మరియు పదోన్నతులు , కల్పించే సమయంలో రోస్టర్ రిజర్వేషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. రిజర్వేషన్ అమలులో నిర్లక్ష్యం చేయకూడదని, ఉద్యోగుల రాజ్యాంగపరమైన హక్కులకు భంగం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**బాధితులకు పరిహారంతో పాటు పునరావాసం**

హత్య, అత్యాచారం వంటి తీవ్రమైన నేరాలకు గురైన ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలను కేవలం పరిహారంతో వదిలేయకుండా పునరావాసంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అర్హులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించడంతో పాటు అవసరాన్ని బట్టి ఉపాధి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు, గృహ వసతి, పునరావాస సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డే**

ప్రతి నెల గ్రామస్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డేను సమర్థవంతంగా నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు. తహశీల్దార్లు, ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, సంక్షేమ పథకాలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కమిషన్ సూచించిన విధంగా సివిల్ రైట్స్ డే రోజున అధికారులు తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సివిల్ రైట్స్ డే సందర్భంగా సహపంక్తి భోజనం ఏర్పాటు చేసేలా అధికారులకు దిశానిర్దేశం చేస్తామని చెప్పారు.

సీపీ శ్వేత మాట్లాడుతూ జిల్లాలో కేసుల నియంత్రణ, పరిష్కారంలో పోలీసు యంత్రాంగం ముందుండి పని చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే అఘాయిత్యాల కేసుల్లో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ**

ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని చైర్మన్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విదేశీ విద్య, బాధితులకు పరిహారం, కులాంతర వివాహాల ప్రోత్సాహక చెల్లింపులకు సంబంధించి పెండింగ్ వివరాల నివేదికను అందించాలని ఎస్సీ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.

**సమన్వయంతోనే మెరుగైన ఫలితాలు**

ఎస్సీ, ఎస్టీల సంక్షేమం ఒక్క శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని బక్కి వెంకటయ్య అన్నారు. జిల్లా స్థాయిలో అధికారుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో పథకాల అమలును పర్యవేక్షించాలని సూచించారు.

అనంతరం కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రజల నుంచి గ్రీవెన్స్‌లను స్వీకరించారు. అనంతరం కమిషన్ చైర్మన్, సభ్యులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డీఆర్వో విజయలక్ష్మి, డీబీసీడీఓ, ఇన్‌చార్జి డీఎస్సీడీఓ పుష్పలత, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భూక్య హుస్సేన్ నాయక్, పాలకుర్తి విజయ్ కుమార్, బిర్రు మహేందర్, మహంకాళి యాదగిరి, రైతు రమేష్ కుమార్, వాసం సాంబయ్య, రాజేందర్, నమిడ్ల చిన్నస్వామి, కల్లెపు శోభారాణి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.


## బీసీ నేతలకు బుద్ధి రావాలి

**బీసీల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడాలి**

**బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ పేరం అలేఖ్య**

**మంచిర్యాల :** తెలంగాణలో బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సాగుతున్న పోరాటాన్ని కొందరు బీసీ నేతలు తమ కుటుంబ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ పేరం అలేఖ్య విమర్శించారు. బీసీల సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత, కుటుంబ వివాదాలను బీసీలపై దాడిగా చిత్రీకరిస్తూ సెంటిమెంట్‌తో చెలగాటం ఆడటం సరైంది కాదన్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం వంటి అంశాలపై సామాన్య బీసీ బిడ్డలు ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. పదవులు అనుభవించిన కొందరు బీసీ నేతలు మాత్రం అసలు సమస్యలను పక్కనపెట్టి కుటుంబ వివాదాలను బీసీ సమస్యలుగా చిత్రీకరించడం ద్వారా సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అలేఖ్య ఆరోపించారు. "ఇది బీసీ వాదం కాదు.. అవకాశవాదం" అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు.

## డబ్బుతో నన్ను ఎవరూ కొనలేరు: రాజ్‌పాల్ యాదవ్



ప్రముఖ బాలీవుడ్ హాస్యనటుడు రాజ్‌పాల్ యాదవ్ గత కొంతకాలంగా చెక్ బౌన్స్ కేసుల వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై వస్తున్న విమర్శలు, ఆర్థిక ఇబ్బందులు మరియు న్యాయపరమైన వివాదాలపై ఆయన స్పందించారు. సినిమా పట్ల తనకు ఉన్న అనుబంధాన్ని, అంకితభావాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బుతో కొలవలేమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డబ్బుతో నన్ను ఎవరూ కొనలేరంటూ తేల్చిచెప్పారు. 2013 నుంచి 2016 మధ్య కాలంలో తలెత్తిన సంక్షోభం వల్ల తాను కోట్లల్లో నష్టాన్ని చవిచూశానని ఆయన తెలిపారు. ఈ చట్టపరమైన చిక్కుల కారణంగా తన వృత్తిపరమైన ప్రయాణానికి తీవ్ర విఘాతం కలిగిందని, విదేశాల్లో జరగాల్సిన కనీసం 50కి పైగా పర్యటనలు, టూర్లను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, అనివార్య పరిస్థితుల వల్ల తన పారితోషికాన్ని కూడా తగ్గించుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. డబ్బు కంటే కళే తనకు ముఖ్యమని చెబుతూ.. తాను కేవలం సినిమా విద్యార్థినని, నటనలో పరిపూర్ణత సాధించడమే తన లక్ష్యమని రాజ్‌పాల్ యాదవ్ అన్నారు. ఎన్ని కష్టాలు, సవాళ్లు ఎదురైనా ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మారలేదన్నారు. విమానాశ్రయాల్లో ప్రతిసారీ వందలాది మంది అభిమానులు వచ్చి తనతో సెల్ఫీలు దిగడమే ప్రజల నుంచి తనకు లభిస్తున్న నిజమైన ఆదరణకు నిదర్శనమని ఆయన తెలిపారు. గతంలో నటుడు రాజ్‌పాల్ యాదవ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అటా పటా లపట్టా' (ఘ్ఖ ాఘ్ఖు ాఖుజాఘ్ఖు) సినిమా ఆయన కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ చిత్రం కోసం ఆయన పెద్దఎత్తున అప్పులు చేసి భారీ వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టారు. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆయన తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలోనే తలెత్తిన లావాదేవీల వివాదాలు కోర్టుల వరకు వెళ్లాయి. ఈ విఫల ప్రయత్నం కారణంగా తలెత్తిన ఆర్థిక సమస్యలు చెక్ బౌన్స్ కేసులకు దారితీశాయి. దీనికి సంబంధించి పలు వేర్వేరు చెక్ బౌన్స్ కేసుల్లో ఢిల్లీ హైకోర్టు రాజ్‌పాల్ యాదవ్‌ను దోషిగా తేల్చింది. ప్రతి కేసుకు సంబంధించి ఫిర్యాదుదారునికి భారీ మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

## ధర్మస్థల నియోజకవర్గం



సుమన్, సాయికుమార్, నటరాజ్, వరుణ్‌సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞానప్రభ తోట దర్శకత్వంలో మేరుం భాస్కర్ నిర్మిస్తున్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్‌ని నిర్వహించారు. నటీనటులంతా ఈ సినిమాలో భాగమైనందుకు ఆనందం వెలిబుచ్చారు. అన్ని వర్గాలకూ నచ్చే ఓ మంచి కథతో థియేటర్లలోకి రాబోతున్నామని దర్శకుడు జై జ్ఞానప్రభ తోట నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా నిర్మాత మేరుం భాస్కర్, పీవీఆర్ సినిమాస్ ప్రతినిధి ఉదయ్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి మాటలు: అస్లాం, కెమెరా: వెంకట హనుమ, సంగీతం: మహావీర్ ఎల్లంధర్.




## హైప్ పెంచేస్తున్న సుహాస్, సూరి 'మండాడి' పోస్టర్లు

టాలీవుడ్ యాక్టర్ సుహాస్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న తమిళ చిత్రం మండాడి (మీఁఅఖుఁఎఅ). సుహాస్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న ఈ మూవీలో తమిళ నటుడు సూరి మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సెల్ఫీ ఫేం మతిమారన్ పుగళేంది డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 10న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన రషెస్ నెట్టింట హల్ చల్ చేస్తుండగా సుహాస్ బర్త్ డే స్పెషల్ ఒకటి ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. మరోవైపు సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి క్లీన్ యూ/ఏ 16o సర్టిఫికెట్ జారీ చేసినట్టు తెలియజేస్తూ సూరి బోటు రైడ్ చేస్తూ అగ్రెసివ్‌గా ఉన్న లుక్‌ను షేర్ చేశారు. ఈ లుక్ మండాడిపై హైప్ పెంచేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో మండాడి థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టాలీవుడ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ దక్కించుకుంది. దీంతో మండాడి సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోతున్నాయి. తీర ప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామాగా వస్తోన్న ఈ మూవీలో సుహాస్ సాట్టపులి రోల్‌లో కనిపించబోతున్నాడు. మహిమా నంబియార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ తెరకెక్కిస్తోంది.




## శర్వానంద్ 'భోగి' సినిమా విడుదల వాయిదా.. అసలు కారణం ఇదే!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని వాస్తవానికి ఆగస్టు 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా చిత్ర యూనిట్ నుంచి వెలువడిన సమాచారం ప్రకారం ఈ సినిమా అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు రావడం లేదు. వీఎఫ్ఎక్స్ (ఎఖీశ) పనులకు మరింత సమయం పడుతుండటంతో ఈ సినిమా విడుదలను వాయిదా వేసినట్లు తెలుస్తుంది. సినిమాలోని విజువల్ స్కేల్, పీరియడ్ వరల్డ్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లను ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమంగా తీర్చిదిద్దే ఉద్దేశంతోనే ఈ వాయిదా వేసినట్లు తెలిపారు. వీఎఫ్ఎక్స్ పనులు పూర్తిగా పూర్తయిన తర్వాత కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటించనున్నట్లు స్పష్టం చేశారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో ఈ బలమైన కథ సాగనుండగా, ఇందులో శర్వానంద్ 'గంగా' అనే అత్యంత ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఆయన సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా క్లైమాక్స్ కోసం చిత్రబృందం ఏకంగా 30 రోజుల పాటు సాగిన భారీ యాక్షన్ షెడ్యూల్‌ను ఇటీవల విజయవంతంగా పూర్తి చేసింది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512